# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 12

మంగళవారం, 29 అక్టోబర్, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## సీఎం రేవంత్‌తో డిప్యూటీ సీఎం భట్టి భేటీ

### ఆర్థిక పరిస్థితి, నిధుల సమీకరణపై చర్చ

**హైదరాబాద్, అక్టోబరు 28:** రాష్ట్ర ఆర్థిక వ్యవహారాలపై చర్చించేందుకు ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో రెండు సార్లు భేటీ అయ్యారు. ఉదయం రేవంత్‌ను ఆయన నివాసంలో కలిసిన భట్టి విక్రమార్క.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, నిధుల సమీకరణపై చర్చించారు. ప్రస్తుత పరిమిత ఆర్థిక వనరులతో.. సమీప భవిష్యత్తులో చేపట్టనున్న ప్రాజెక్టులు, పథకాల అమలుపై చర్చ జరిగినట్లు తెలిసింది.

## రియల్ బూమ్ కాదు రియల్ బాంబు: కేటీఆర్

**హైదరాబాద్:** హైడ్రా దెబ్బకు హైదరాబాద్‌లో సొంతింటి కలలు కలగానే మిగిలిపోయాయని కేటీఆర్ విమర్శించారు. ఈ మేరకు కేటీఆర్ సోమవారం(అక్టోబర్ 28) ఎక్స్‌లో ఒక పోస్టు పెట్టారు.'నీ మూసి ముష్ఠి పనులకు కొత్తగా కట్టేటోడు లేక కట్టినా కొనేటోడు లేక రియల్ బూమ్ కాస్త రియల్ బాంబులా మారింది. నీ పిచ్చి చేష్టలకు కొత్తవి కొనాలన్నా ఉన్నవి అమ్మాలన్నా దిక్కు లేకుండా పోయింది. కాసులపై నీ కక్కుర్తి నిర్ణయాలు తెలంగాణను అధోగతిపాలు చేస్తున్నాయి. నాడు నిత్యం - 2వ పేజీలో

# హాట్ టాపిక్‌గా కేసీఆర్ మౌనం?



**హైదరాబాద్, అక్టోబరు 28:** రాజకీయ వ్యూహాల్లో కేసీఆర్ మౌనం ఓ హాట్ టాపిక్. ఉద్యమ సమయం నుంచి కూడా కేసీఆర్ ఎక్కువగా మీడియాలో కనిపించేందుకు ఇష్టపడరు. సందర్భం వచ్చినప్పుడు..తాను మాట్లాడక తప్పదనుకున్నప్పుడు మాత్రమే ఆయన మీడియా ముందుకు వస్తారు.పార్టీ క్యాడర్‌కు బలమైన సందేశం ఇవ్వాలనుకుంటే..జోష్ నింపాలనుకుంటే సమయం, సందర్భం చూసి మాట్లాడుతారు. సరైన సమయం చూసి ఎంటర్ అవుతారు. ఇలా దాదాపు రెండు దశాబ్దాలుగా ఆయన మౌనంగా ఉన్నా వార్తే నోరు తెరిచినా వార్తే అనేలా సాగాయి తెలంగాణా పాలిటిక్స్. పదేళ్ల అధికారం తర్వాత ప్రతిపక్షంగా బిఆర్ ఎస్ మారిన తర్వాత నుండి కేసీఆర్ సైలెంట్ అయిపోయారు.పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కొంత హడావుడి చేసినా ఆ తర్వాత మళ్లీ మౌనం దాల్చారు. రాష్ట్రంలో ఇప్పుడు ఎన్నో ఇష్యూస్ ఉన్నాయి. రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో కాలేదని బీఆర్ఎస్సే ఆరోపిస్తోంది. పైగా నాలుగు వేల పెన్షన్ అమలులోకి రాలేదు. హైడ్రా, మూసీ గొడవ అయితే రెగ్యులర్ అయిపోయింది. మరి ఇన్ని ఇష్యూస్ ఉన్నా కేసీఆర్ రియాక్ట్ కాకపోవడానికి కారణం ఏంటన్న ది హాట్ టాపిక్గా మారింది. అధికార పార్టీకి టైమ్‌ఇస్తున్నారా..? సమయం కోసం ఎదురు చూస్తున్నారా..? కేసీఆర్మౌనం ఎందుకంటూ అధికార కాంగ్రెస్లో..ఇటు బీఆర్ఎస్ క్యాడర్, లీడర్లలో చర్చ జరుగుతోంది.పార్లమెంట్ ఎన్నికల తర్వాత..కేటీఆర్, హరీశ్రావే పార్టీని ముందుండి నడిపిస్తున్నారు. ప్రతీ రోజు పబ్లిక్లో ఉంటున్నారు. కానీ కేసీఆర్ మాత్రం ఒక్క మాట కూడా మాట్లాడటం లేదు. ప్రెస్ నోట్ కూడా రిలీజ్ చేయడం లేదు. దీంతో కేసీఆర్ ప్రజాక్షేత్రంలోకి ఎప్పుడు వస్తారన్నది ఆసక్తి రేపుతోంది. ప్రతిపక్ష నేత కేసీఆర్ ఫాంహౌస్ లోనే పడుకుంటున్నారని అధికార పార్టీ విమర్శలు చేస్తున్నా మౌనమే ఆయన సమాధానమవుతుంది. లేటెస్ట్ గా మంత్రి పొంగులేని శ్రీనివాస్ రెడ్డి బ్లాస్టింగ్ న్యూస్ ఉంటుందని.. దీపావళి లోపు ఏదో సంచలనం జరగబోతుందన్నట్లుగా స్టేట్మెంట్ ఇచ్చారు.దీనిపై కేటీఆర్ స్పందించారే తప్ప..కేసీఆర్ మౌనం వీడటం లేదు. ఎమ్మెల్యేల వలస నుంచి ఇప్పుడు పొంగులేటి వ్యాఖ్యల వరకు అధికార పార్టీ బీఆర్ఎస్ను ఇరకాటంలో పెట్టాలని ప్రయత్నం చేస్తున్నా..కేసీఆర్ ఎందుకు మాట్లాడటం లేదన్న చర్చ గులాబీ పార్టీలోనూ జరుగుతోంది. అయితే వచ్చే ఎన్నికల వరకు బీఆర్ఎస్ను నడిపించేది కేటీఆర్, హరీశ్ రావు ఇద్దరేనా అన్న డిస్కషన్ వస్తోంది. కేటీఆర్, హరీశ్రావుకే గులాబీ దళపతి పార్టీ బాధ్యతలు అప్పగించారని..వాళ్లే అంతా చూసుకుంటారన్న టాక్ వినిపిస్తోంది. తప్పదు అనుకున్నప్పుడు మాత్రమే కేసీఆర్ ప్రజాక్షేత్రంలోకి వస్తారని ఓ చర్చ జరుగుతోందిమరోవైపు కేసీఆర్ మౌనం వెనక ఉన్న కారణాలపై పొలిటికల్ ఎనలిస్టులు ఎన్నో రకాలు విశ్లేషిస్తున్నారు. కొందరు బీఆర్ఎస్ నేతలు అయితే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏడాది సమయం ఇవ్వాలని

- మిగతా 2వ పేజీలో





## సిటీలో 144 సెక్షన్

**హైదరాబాద్, అక్టోబరు 28:** హైదరాబాద్ సిటీలో నెల రోజుల పాటు ఆంక్షలు విధిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు. ముఖ్యంగా నగరంలో సభలు, సమావేశాలు, ధర్నాలు, రాస్తారోకోలు, ర్యాలీలు నిషేధించినట్లు పేర్కొన్నారు.ఐదుగురికి మించి గుమికూడితే చర్యలు ఉంటాయన్నది ప్రధాన హెచ్చరిక. సిటీలో అశాంతిని సృష్టించడానికి పలు సంస్థలు, పార్టీలు ప్రయత్నిస్తున్నాయని విశ్వసనీయ సమాచారం ఉందన్నారు. ముఖ్యంగా రాజకీయ పార్టీలు ఎలాంటి ఆందోళనలు, ధర్నాలు నిర్వహించడానికి వీల్లేదన్నది అసలు పాయింట్. ఈ లెక్కన 144 సెక్షన్ అమల్లోకి వచ్చేసింది. U/S 163 BNS యాక్ట్ ప్రకారం నవంబర్ 28 వరకు ఆంక్షలు అమలు చేస్తారన్నారు. పోలీసు ఆదేశాలను గమనించిన అందరూ నడుచుకోవాలని సూచన చేశారు.అక్టోబరు 27 సాయంత్రం ఆరు గంటల నుంచి నవంబర్ 28 వరకు ఈ అంక్షలు అమల్లో ఉండనున్నాయి. అయితే ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద శాంతి యుత నిరసనలు, ధర్నాలకు మాత్రం అనుమతి ఉంటుందని ఆయా ఉత్తర్వుల్లో ప్రస్తావించారు. హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల్లో అంతటా నిరసన ప్రదర్శలకు బ్రేక్ పడినట్లైంది. పార్టీల ముసుగులు కొందరు అలజడి సృష్టించేందుకు ప్లాన్ చేసినట్టు పోలీసు వర్గాలు చెబుతున్నమాట.

## ప్రజా పాలన కాదు..
# ప్రజా పీడన

### పండుగ వేళ హైదరాబాద్‌లో 144 సెక్షనా? : హరీశ్‌రావు



**హైదరాబాద్, అక్టోబరు 28:** "రేవంత్‌రెడ్డి 11 నెలల పరిపాలన.. ప్రజాపాలన కాదు ప్రజాపీడన" అని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. పండుగ, పెళ్లిళ్ల సీజన్‌లో హైదరాబాద్‌లో 144 సెక్షన్ విధించడం ఏంటని, ప్రజలు దీపావళి జరుపుకోవద్దా అని ప్రశ్నించారు. రేవంత్ పాలన రజాకార్ రాజ్యాన్ని తలపిస్తోందన్నారు. సోమవారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. కేటీఆర్ బావమరిది రాజ్‌పాకాల కుటుంబ సభ్యులతో ఫంక్షన్ చేసుకుంటే రేవ్‌పార్టీ - మిగతా 2వ పేజీలో

# విజయ్ పొలిటికల్ జర్నీ...



**చెన్నై, అక్టోబరు 28:** కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. తెలుగులో డైరెక్ట్ గా సినిమాలు చేయకపోయినా కూడా డబ్బింగ్ సినిమాలతో విజయ్ తెలుగువారికి కూడా సుపరిచితుడుగా మారాడు. ఆయన నటించిన ప్రతి సినిమా తెలుగులో కూడా రిలీజ్ అవుతుంది. ఈ ఏడాది గోట్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విజయ్ ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయాడు.ఇక గతేడాది నుంచే విజయ్..పొలిటికల్ ఎంట్రీ ఇస్తున్నట్లు వార్తలు వచ్చిన విషయం తెల్సిందే. ఇక ఈ ఏడాది ఆయనే స్వయంగా రాజకీయ రంగప్రవేశం చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించాడు. తమిళగ వెట్రి కళగం అనే పేరుతో పార్టీని స్థాపించాడు. నిన్ననే ఈ పార్టీ తొలి మహానాడు ను నిర్వహించారు. ఈ వేదికపై విజయ్ మాట్లాడిన తీరు అటు తమిళ తంబీలనే కాదు.. తెలుగువారిని కూడా ఆశ్చర్యపోయారు." నా సినిమా కెరియర్ పీక్ లో ఉంది. అలానే నా రెమ్యూనరేషన్ కూడా అంతే స్థాయిలో ఉంది. వాటన్నిటిని వదులుకొని మిమ్మల్ని నమ్ముకొని మీకోసమే, మీ విజయ్ గా వచ్చాను. ముఖానికి రంగులు వేసుకొనేవాళ్ళు రాజకీయాల్లో ఏం చేస్తారు అని అంటున్నారు. అటు ఆంధ్రప్రదేశ్ లో.. ఇటు తమిళనాడులో ఎన్టీఆర్, ఎంజీఆర్ - మిగతా 2వ పేజీలో



## డ్రగ్స్ అనగానే కేటీఆర్ పేరే వినిపిస్తోంది: షబ్బీర్ అలీ

**హైదరాబాద్, అక్టోబరు 28:** డ్రగ్స్ సంబంధిత అంశాల్లో తరచూ కేటీఆర్ పేరే ఎందుకు వినిపిస్తోందని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ప్రశ్నించారు. సందేహాల నివృత్తి కోసం ఆయన ఒకసారి నార్కోటిక్ పరీక్ష చేయించుకుని సర్టిఫికెట్ చూపించాలని కోరారు. సీఎం రేవంత్ 2020లోనే కేటీఆర్‌కు వైట్ చాలెంజ్ విసిరారని, దాన్ని స్వీకరించకుండా ఆయన తప్పించుకున్నారని గుర్తు చేశారు. గాంధీభవన్‌లో సోమవారం షబ్బీర్ అలీ విలేక రులతో మాట్లాడారు. కేటీఆర్, ఆయన బావమరిది రాజ్ పాకాల నార్కోటిక్ పరీక్షలు చేయించుకుంటే ప్రజలకు వాస్తవాలు తెలుస్తాయన్నారు. త్వరలో ప్రజల ముందు అన్ని వాస్తవాలు బయట పెడతామని షబ్బీర్ అలీ పేర్కొన్నారు.



## 8 కి.మీ.కు ఒక ఆరోగ్య కేంద్రం

### మంత్రి దామోదర రాజనర్సింహ

**రేగోడు, అక్టోబరు 28:** అందరికీ వైద్యం అందాలనే లక్ష్యంతో ప్రతి 8 కి.మీ.కు ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేస్తున్నామని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. సోమవారం మెదక్ జిల్లాలో రూ.7 కోట్లతో మంజూరైన బోరంచ నల్లపోచమ్మ ఎత్తిపోతల పథకం అదనపు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అలాగే రేగోడు–మర్పల్లి, చౌదర్పల్లి–కొత్వాల్‌పల్లి చెరువులకు సింగూర్ జలాలను కాలువల ద్వారా నింపే పనులను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. రైతులకు ఇచ్చిన రూ.2 లక్షల రుణమాఫీ మాటను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుందని, మిగిలిన వారికి త్వరలోనే రుణమాఫీ చేస్తామని తెలిపారు. ఇల్లు లేని నిరుపేదలకు రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని చెప్పారు. అందోల్ నారాయణ ఖేడ్ మధ్యలో రేగోడు మండలంలో ఐటీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.

## ఫ్లాగ్‌షిప్ ప్రాజెక్ట్స్ కమిషనర్‌గా శశాంక



### కొత్త కొలువును సృష్టించిన ప్రభుత్వం

### భారీగా ప్రత్యేక కలెక్టర్లు, డిప్యూటీ కలెక్టర్ల బదిలీ.. 70 మందికి స్థానచలనం

**హైదరాబాద్, అక్టోబరు 28:** రాష్ట్ర ప్రభుత్వం మరో కొత్త పోస్టును సృష్టించింది. రాష్ట్రంలో అమలు చేస్తున్న కొత్త పథకాలు, కార్యక్రమాలను పర్యవేక్షించేందుకుగాను 'స్టేట్ ఫ్లాగ్‌షిప్ ప్రాజెక్ట్స్ కమిషనర్' పేర ఈ పోస్టును ఏర్పాటు చేసింది. దీనికి.. ప్రస్తుతం రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా ఉన్న కె.శశాంకను కమిషనర్‌గా - మిగతా 2వ పేజీలో

# ఫాం హౌజ్ చుట్టూ రాజకీయాలు

**హైదరాబాద్, అక్టోబరు 28:** జన్వాడ రాజ్ పాకాల ఫాంహౌజ్ కేసులో దర్యాప్తు ముమ్మరం చేస్తున్నారు. రాజ్ పాకాల ఇంట్లో జరిగింది కేవలం విందు మాత్రమేనా..అని సందేహాలు వస్తున్నాయి. రాజ్ పాకాల పరారీలో ఉన్నారని పోలీసులు చెబుతున్నారు. మోకిల పోలీస్ స్టేషన్‌కు విచారణకు హాజరు కావాలని పోలీసులు ఆదేశించినప్పటికీ.. ఆయన రాకపోవడం పలు అనుమానాలకు దారి తీస్తోంది. దీంతో పోలీసులు వారెంట్ జారీ చేయాలని నిర్ణయించినట్టు సమాచారం అందుతోంది. ఈ క్రమంలోనే ఏ తప్పు చేయనప్పుడు.. రాజ్ పాకాల విచారణకు ఎందుకు హాజరు కావడం లేదని ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. దీంతో ఏం చేయాలో తెలియక బీఆర్ఎస్ నేతలు అంతా ఆత్మ రక్షణలో భాగంగా సైలెంట్ అయిపోయారని టాక్ నడుస్తోంది. మరోవైపు నేడు పోలీస్ విచారణకు విజయ్ మద్దూరి హాజరుకానున్నారు.ఫాం హౌస్‌లో జరిగిన పార్టీలో విజయ్ మద్దూరికి ఇప్పటికే కొకైన్ డ్రగ్ పాజిటివ్‌గా తేలింది. తాను డ్రగ్ కన్జ్యూమర్ అని ఆయన పోలీసులకు చెప్పారు. సెక్షన్ 25,27,29 NDPS, 3,4 TSGA యాక్ట్ కింద కేసులు నమోదు చేశారు. రాజ్ పాకాలతో పాటు, ఆయన




సోదరుడు శైలేందర్ పాకాల, బంధువు నాగేశ్వర్ రెడ్డి ఇళ్లలో ఎక్సైజ్ పోలీసులు సోదాలు నిర్వహించారు. రాయదుర్గంలోని ఓరియన్ విల్లాస్‌లో.. విల్లా నంబర్ 5, 40,43లో తనిఖీలు నిర్వహించినట్లు ఎక్సైజ్ శాఖ డీసీ దశరథ్ తెలిపారు. ఈ సోదాల్లో 52 విదేశీ మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఫామ్ హౌస్‌లో - మిగతా 2వ పేజీలో

వాయిస్ టుడే
హైదరాబాద్
మంగళవారం, 29 అక్టోబర్, 2024

# కాళేశ్వరం ప్రాజెక్టు నిర్ణయాలన్నీ కేసీఆర్‌వే..

**కాళేశ్వరం ప్రాజెక్టు బ్యారేజీల స్థలాల ఎంపిక ఆయనదే**

**నీటిని నిల్వ చేయాలన్నదీ మాజీ ముఖ్యమంత్రే.. హై పవర్ కమిటీ సమావేశాల్లోనే నిర్ణయాలు**

**జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌తో మాజీ ఈఎన్సీ.. సంబంధిత పత్రాలు అందజేసిన నల్లా వెంకటేశ్వర్లు**

**అంచనాలు, సవరణలకూ కేసీఆరే ఆమోదం తెలిపారని వెల్లడి**



**హైదరాబాద్, అక్టోబరు 28:** కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను నిర్మించడానికి స్థలాలను ఎంపిక చేయడంబీ బ్యారేజీల్లో నీటిని నిల్వ చేయడంబీ ఆ నిల్వలను పెంచడం వంటి కీలక నిర్ణయాలన్నిటినీ అప్పటి ముఖ్యమంత్రి కేసీఆరే తీసుకున్నారని రామగుండం మాజీ ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లు వెల్లడించారు. ఈ మేరకు తగిన ఆధారాలనుబీ సీఎం కేసీఆర్ నేతృత్వంలో జరిగిన సమావేశ పత్రాలను జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ కమిషన్‌కు సమర్పించారు. కాళేశ్వరం బ్యారేజీలపై విచారణలో భాగంగా సోమవారం ఆయన మరోసారి కమిషన్ ఎదుట క్రాస్ ఎగ్జామినేషన్‌కు హాజరయ్యారు. ఇంతకుముందు కమిషన్ అడిగిన 16 ప్రశ్నలకు సంబంధించి తాను ఇచ్చిన జవాబులకు అనుగుణంగా సంబంధిత పత్రాలను అందజేశారు. డీపీఆర్ తయారీ బాధ్యతను వ్యాప్కోసకు అప్పగించాలని ఆదేశించింది ఎవరు? ఆ డీపీఆర్‌లకు ఎవరు ఆమోదం తెలిపారు!? బ్యారేజీలను ఫలానా ప్రాంతాల్లోనే కట్టాలని ఆదేశాలు ఇచ్చింది ఎవరు? అని కమిషన్ గత విచారణలో ప్రశ్నించగా.. మాజీ సీఎం కేసీఆరేనని చెప్పిన ఆయన.. ఇప్పుడు అందుకు సంబంధించిన పత్రాలను అందించారు. అప్పటి సీఎం కేసీఆర్ ఆదేశాలతోనే హై పవర్ కమిటీ (హెచ్‌పీసీ) ఏర్పాటైందని, ఆ కమిటీ సమావేశంలోనే ఫలానా ప్రాంతాల్లో బ్యారేజీలు కట్టాలంటూ నిర్ణయం తీసుకున్నారని చెబుతూ.. హెచ్‌పీసీ సమావేశం తాలూకు మినిట్స్‌ను అందించారు. అలాగే, బ్యారేజీల వ్యయ అంచనాలకు, సవరణ అంచనాలకు ఎవరు ఆమోదం తెలిపారని కమిషన్ అడగ్గా.. కేసీఆరేనంటూ పత్రాలు సమర్పించారు. బ్యారేజీల్లో నీటిని నిల్వ చేయాలని, ఆ నీటి నిల్వలను కొనసాగించాలని ఎవరు ఆదేశించారని ప్రశ్నించగా.. ప్రభుత్వాధినేత అంటూ కేసీఆర్ పేరు ఎత్తకుండా జవాబు ఇచ్చారు. బ్యారేజీల్లో సీకెంట్ పైల్స్ వినియోగించాలని చెప్పిందెవరని కమిషన్ ప్రశ్నించగా.. సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ (సీడీవో) సిఫారసు చేసిందంటూ ఆధారాలను అందించారు. మూడు బ్యారేజీల జియో టెక్నికల్ పరీక్షలకు సంబంధించి 14 వాల్యూమ్‌ల నివేదికలను సమర్పించారు. బ్యారేజీల వద్ద టెయిల్ వాటర్ లేకపోవడం కూడా మేడిగడ్డలో బ్లాక్-7 కుంగుబాటుకు కారణమని, పిల్లర్లు 18, 19, 20 దెబ్బతిన డానికి ప్రధాన కారణమని గుర్తు చేశారు. బ్యారేజీల్లో 2డీ, 3డీ అధ్యయనాలు మళ్లీమళ్లీ చేయాల్సి వచ్చిందా? అని కమిషన్ ప్రశ్నించగా.. అవునని బదులిస్తూ సంబంధిత పత్రాలనూ అందించారు. 3 బ్యారేజీల్లో ఐఎస్ కోడ్ 7349:2012లోని క్లాజులన్నీ పాటించారా అని కమిషన్ ప్రశ్నించగా.. అమలు చేశామని చెప్పారు. బ్యారేజీలు దెబ్బతిన్న తర్వాత వాటిని పరిశీలించి, మరమ్మతులు చేయాలని ఆదేశాలు ఇచ్చారా అని ఆరా తీయగా.. ఇచ్చానని వెంకటేశ్వర్లు తెలిపారు.

### డిజైన్ల లోపం, ఓ అండ్ ఎం వైఫల్యమే కారణం

మేడిగడ్డలోని బ్లాక్-7 కుంగుబాటు, పలు పిల్లర్లు దెబ్బతినడం, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో సీపేజీలకు డి జైన్ల ప్రకారం నిర్మాణం చేయకపోవడం, 2019 వరదల తర్వాత బ్యారేజీల దిగువ, ఎగువ భాగాల్లో ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ పనులు చేయకపోవడమే కారణమని నిపుణుల కమిటీ స్పష్టం చేసింది. ఈ మేరకు సోమవారం కమిషన్‌కు నివేదిక అందించింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌కు సహాయంగా నిపుణుల కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసిన విష యం తెలిసిందే. రికార్డులను, బ్యారేజీలను పరిశీలించి ఆ కమిటీ సోమవారం తన నివేదికను కమిషన్‌కు సమర్పించింది. వరద ప్రవాహానికి అనుగుణంగా డి జైన్ జరగలేదని, డిజైన్ ఒక విధంగా ఇస్తే.. నిర్మాణం మరో విధంగా జరిగిందని, నీటిని మళ్లించడానికే బ్యారేజీలను నిర్మించారని, కానీ, నీటిని మళ్లించకుండా దీర్ఘకాలం నిల్వ చేయడంతో ఇసుక మైనింగ్ జరిగి బ్లాకు కుంగిందని వివరించింది. సీకెంట్ పైల్స్ సక్రమంగా వేయకపోవడం కూడా బ్యారేజీల వైఫల్యానికి కారణమని నివేదించినట్లు సమాచారం. ఇక ఈ దఫా క్రాస్ ఎగ్జామినేషన్ ప్రక్రియ సోమవారంతో ముగిసింది. మంగళవారం కమిషన్ కార్యాలయానికి వచ్చిన అనంతరం సాయంత్రం జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ కోల్‌కతాకు తిరిగి వెళ్లనున్నారు. తదుపరి విచారణ నవంబరులో ప్రారంభం కానుంది.

# డిసెంబర్‌లోపు జూపార్క్ ఫ్లైఓవర్ రెడీ

**23 సంపుల నిర్మాణాలు వేగిరం కావాలి**

**సమీక్షలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశం**



**హైదరాబాద్ సిటీ:** వానాకాలంలో నీళ్లు నిలిచే 141 ప్రాంతాల్లో ప్రధానంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న 23 చోట్ల సంపుల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం అధికారులను ఆదేశించారు. వచ్చే వర్షాకాలంలోపు ప్లాన్ ఆఫ్ యాక్షన్‌లో భాగంగా నగరంలో వాటర్ లాగింగ్ పాయింట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫ్లైఓవర్లు, నాలాల నిర్మాణాల పెండింగ్ పనులపై జీహెచ్‌ఎంసీ చీఫ్ ఇంజనీర్లు, ఇతర ఉన్నతాధికారులతో సోమవారం మంత్రి సచివాలయంలోని తన చాంబర్‌లో సమీక్ష నిర్వహించారు. నగరంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ ఇబ్బందులను అధిగమించేందుకు ఎస్‌ఆర్‌డీపీలో భాగంగా 48 ఫ్లైఓవర్లను ప్రభుత్వం ప్రారంభించింది. ఇందులో ఆరు వంతెనలు, ఆర్ అండ్ బీ, హెచ్‌ఎండీఏకి చెందినవి కాగా, జీహెచ్‌ఎంసీకి చెందిన 36 పనులు ఇప్పటికే పూర్తయ్యాయని చీఫ్ ఇంజనీర్ అధికారులు మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకొచ్చారు. ఎన్‌హెచ్‌లో భాగంగా నిర్మిస్తున్న అంబర్‌పేట ఫ్లైఓవర్, ఉప్పల్-నారపల్లి వంతెనల పనులు కొనసాగుతున్నాయని వివరించారు. ఆరాంఘర్-జూపార్క్ ఫ్లైఓవర్ పనులు చివరిదశలో ఉండడంతో డిసెంబర్‌లోపు పూర్తిచేయాలని, పెండింగ్‌లో ఉన్న ఇతర నిర్మాణాలను వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. రైల్వే నిర్మిస్తున్న ఆర్వోబీ, సబ్‌స్టేషన్లు తదితర పనులపై విద్యుత్ అధికారులతో సమన్వయం చేసుకోవాలని పేర్కొన్నారు.

# విజయ్ పొలిటికల్ జర్నీ..

(మొదటి పేజీ తరువాయి)

రాజకీయాల్లో తమ సత్తా చూపించలేదా.. ? వారు తన సినిమా కెరీర్ పీక్ లో ఉండగానే.. రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. రాజకీయం కోసం.. సినిమాలు వదిలేసి.. ప్రజలకు సేవ చేశారు. ద్రవిడ, తమిళ జాతీయవాద సిద్ధాంతాలను నేను అనుసరిస్తాను. తమిళనాడుకు ఇవి రెండు కళ్లు లాంటివి. వాటిని మేము పాటిస్తాం" అని చెప్పుకొచ్చాడు.మొదటి మహానాడులోనే విజయ్ మాట్లాడిన తీరు అందరిని ఆకట్టుకుంటుంది. విజయ్ మాట్లాడిన మాటతీరుకు ఫ్యాన్స్ మాత్రమే కాదు రాజకీయ నేతలు కూడా ఆశ్చర్యానికి గురి అవుతున్నారు. ఇక తాజాగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. విజయ్ రాజకీయ ఎంట్రీపై ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. విజయ్ పొలిటికల్ ఎంట్రీపై



ఆయన అభినందనలు తెలుపుతూ ట్విట్టర్ లో పోస్ట్ చేశారు." ఎంతోమంది సాధువులు, సిద్దులు కొలువై ఉన్న తమిళనాడులో మీ రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన నటుడు విజయ్ కు నా హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నాను" అంటూ రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్ గా మారింది.ఇక మొదటి నుంచి పవన్ ను విజయ్ అనుసరిస్తున్నాడని వార్తలు వచ్చిన విషయం తెల్సిందే. పవన్ కూడా కెరీర్ పీక్స్ లో ఉన్నప్పుడే ప్రజలకు సేవ చేయాలనీ సినిమాలను, కుటుంబాన్ని వదిలేసి రాజకీయాల్లోకి వచ్చారు. పదేళ్లు ఎన్నో కష్టాలు, అవమానాలు భరించి ఎట్టకేలకు ఈ ఏడాది ఎన్నికల్లో గెలిచి ఏపీ డిప్యూటీ సీఎంగా మారారు. ఇప్పుడు విజయ్ కూడా అదే పని చేస్తున్నాడు. కెరీర్ పీక్స్ లో ఉన్నప్పుడే సినిమాలకు స్వస్తి చెప్పి, ఒక రాజకీయ పార్టీని స్థాపించి.. తమిళనాడులో పోటీకి దిగడానికి రెడీ అవుతున్నాడు. మరి పవన్ లా విజయ్ ఎన్నేళ్లకు తమిళనాడుకు ముఖ్యమంత్రిగా మారతాడో చూడాలి

# ఫాం హౌజ్ చుట్టూ రాజకీయాలు

(మొదటి పేజీ తరువాయి)

జరిపిన పార్టీకీ ఎలాంటి పర్మిషన్ తీసుకోకుండా నిర్వహించారన్నారు. అనుమతి లేకుండా ఫారెన్ లిక్కర్ తీసుకొచ్చినట్లు గుర్తించామన్నారు. రాజ్ పాకాలతో పాటు ఆయన సోదరుడు ఇళ్లలో జరిపిన సోదాలపై ఇంకా విచారణ కొనసాగుతోందని.. స్పష్టమైన వివరాలు త్వరలో బయటపెడతామని డీసీ దశరథ్ తెలిపారు.అటు జన్వాడ ఫాం హౌజ్ లో సైతం భారీగా విదేశీ,స్వదేశీ మద్యం స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ యాక్ట్ కింద మరో కేసు నమోదు చేశారు. విజయ్ మద్దూరికి రాజ్‌పాకాల డ్రగ్స్ ఇచ్చారని ఎఫ్ఐఆర్ పేర్కొన్నారు.అసలు రాజ్ పాకాలకు డ్రగ్స్ ఎక్కడి నుంచి వచ్చాయి.. ఎవరిచ్చారన్న తేలాల్సి ఉంది. విజయ్‌తోపాటు పార్టీలో పాల్గొన్న వాళ్లు ఏం చెప్పారన్న ఇంకా బయటకి రాలేదు. సోదాల్లో దొరికిన విదేశీ లిక్కర్ ఎవరు తెచ్చారన్న ఇంకా విచారణలో తేలాల్సి ఉంది. ఇంత జరుగుతుంటే రాజ్ పాకాల అజ్ఞాతంలోకి ఎందుకు వెళ్లారన్నది అంతు పట్టకుండా ఉంది.ఫామ్‌హౌస్ పార్టీ చుట్టే తెలంగాణ రాజకీయం తిరుగుతున్నది. ఘటనపై లోతుగా విచారణకు కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది.రాజకీయ కక్ష సాధింపు చర్య అంటున్న బీఆర్ఎస్ ఆరోపణలకు కాంగ్రెస్ నేతలు స్ట్రాంగ్ కౌంటర్లు ఇస్తున్నారు. ప్రభుత్వం చెబితేనే పోలీసులు దాడులు చేయరని హస్తం పార్టీ నేతలు చెబుతున్నారు. ఫామ్‌హౌస్ ఘటన డ్రగ్స్ మాఫియాను ప్రోత్సహించేలా ఉందని కాంగ్రెస్ విమర్శలు చేస్తోంది. ఇందులో ఎంత పెద్దవారు ఉన్నా కఠినంగా.. శిక్షించాలని హస్తం పార్టీ నేతలు డిమాండ్ చేస్తున్నారు.

# ఫ్లాగ్‌షిప్ ప్రాజెక్ట్స్ కమిషనర్‌గా శశాంక

(మొదటి పేజీ తరువాయి)

నియమించింది. ఆయన స్థానంలో.. నలగొండ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిని రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా నియమించింది. రాష్ట్రవ్యాప్తంగా 70 మంది ఐఏఎస్, ఐఎఫ్ఎస్ అధికారులను బదిలీ చేస్తూ సీఎస్ శాంతి కుమారి సోమవారం ఉత్తర్వులు జారీచేశారు. వీరిలో 15 జిల్లాల అదనపు కలెక్టర్లు, నాలుగు జిల్లాల డీఆర్‌వోలు, 47 మంది డిప్యూటీ కలెక్టర్లున్నారు. ఇదే క్యాడర్‌కు చెందిన ఎల్. రమేష్, ఎన్. ఆనంద్‌కుమార్, వి.హనుమనాయక్‌ను రెవెన్యూ సర్వీసెస-1లో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. బదిలీలకు ముందు ప్రభుత్వం ప్రతి అధికారి పనితీరు మీదా విజిలెన్స్ నివేదికను తెప్పించింది. బదిలీలు కోరుకున్న డిప్యూటీ కలెక్టర్లకు లేఖలు ఇచ్చేందుకు వారి నుంచి కొంత మంది ఎమ్మెల్యేలు డబ్బులు వసూలు చేసినట్లు కూడా విజిలెన్స్ నివేదికలో పేర్కొన్నారు. బదిలీల్లో భాగంగా.. పర్యాటక శాఖ డైరెక్టర్ ఇలా త్రిపాఠీని నల్లగొండ కలెక్టర్‌గా.. సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ హన్మంతరావును యాదాద్రి జిల్లా కలెక్టర్‌గా నియమించింది. అక్కడ కలెక్టర్‌గా పని చేస్తున్న జెండగే హనుమంత్ కొండిబాను పర్యాటక శాఖ డైరెక్టర్‌గా నియమించి, దేవాదాయ శాఖ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించింది. ఎస్సీ అభివృద్ధి శాఖ కమిషనర్ టీకే శ్రీదేవిని పురపాలక శాఖ కమిషనర్ అండ్ డైరెక్టర్(సీడీఎంఏ)గా నియమించింది. ఇప్పటివరకూ ఈ పోస్టు అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న వీపీ గౌతమ్‌ను రిలీవ్ చేసింది. నిజామాబాద్ మునిసిపల్ కమిషనర్ మంద మకరందును.. భూపరిపాలన కమిషనరేట్(సీసీఎల్ఏ)లో ప్రాజెక్టు డైరెక్టర్(సీఎంఆర్వో)గా నియమించింది. రెవెన్యూ శాఖ సంయుక్త కార్యదర్శి ఎస్.హరీశ్‌ను.. సమాచార, పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్, ఎక్స్ అఫిషియో ప్రత్యేక కార్యదర్శిగా నియమించింది. రెవెన్యూ శాఖ సంయుక్త కార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగించింది. వైద్య ఆరోగ్య శాఖ సంయుక్త కార్యదర్శి టి.వినయ్‌కృష్ణారెడ్డిని.. సాగునీటి పారుదల శాఖలోని ఆర్ అండ్ ఆర్ (రీహాబిలిటేషన్ అండ్ రీసెటిల్‌మెంట్) విభాగం కమిషనర్‌గా నియమించింది. వెయిటింగ్‌లో ఉన్న అయేషా మస్రత్ ఖానమ్‌కు వైద్య ఆరోగ్య శాఖ సంయుక్త కార్యదర్శిగా పోస్టింగ్ ఇచ్చింది. తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (టీజీఐఐసీ) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తికి.. వాణిజ్య పన్నుల శాఖ అదనపు కమిషనర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించింది. రాష్ట్ర క్రీడల శాఖ డైరెక్టర్ కొర్రా లక్ష్మిని.. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఎండీగా నియమించింది. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఎండీ, ఐఎఫ్ఎస్ అధికారి సోనీ బాలాదేవికి క్రీడల శాఖ డైరెక్టర్‌గా.. 'హాకా' ఎండీ కె.చంద్రశేఖర్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర డెయిరీ అభివృద్ధి సహకార సమాఖ్య ఎండీగా.. అదనపు బాధ్యతలు అప్పగించింది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సీఈవో ఎస్.దిలీపకుమార్‌ను బదిలీ చేసి నిజామాబాద్ మునిసిపల్ కమిషనర్‌గా నియమించింది. మరో ముగ్గురు ఐఎఫ్ఎస్ అధికారులను కూడా ప్రభుత్వం బదిలీ చేసింది. అటవీ శాఖ జోగుళాంబ సర్కిల్ చీఫ్ కన్జర్వేటర్ క్షితిజను.. షెడ్యూల్డు కులాల అభివృద్ధి సంస్థ ఎండీగా నియమించింది. అటవీ శాఖ డిప్యూటీ కన్జర్వేటర్‌గా పని చేస్తున్న వీవీఎల్ సుభద్రాదేవిని.. జీహెచ్‌ఎంసీలోని అర్బన్ ఫారెస్ట్రీ విభాగం అదనపు కమిషనర్‌గా నియమించింది. రాజన్న సర్కిల్ అటవీ సహాయక కన్జర్వేటర్ జ్ఞానేశ్వర్‌ను వికారాబాద్ డీఎఫ్‌వోగా నియమించింది.

# తిమ్మాపూర్ భూ కుంభకోణంపై ఆరా

**తక్షణమే చర్యలకు సీఎంవో ఆదేశం..**

**భూముల్ని పరిశీలించిన అధికారులు**

**ఆక్రమణ బాధ్యులపై క్రిమినల్ కేసులకు రంగం సిద్ధం**

**భూముల స్వాధీనం తర్వాత ఇళ్ల స్థలాలుగా పంపిణీ చేసే ఆలోచన!**



**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా తిమ్మాపూర్ భూదాన భూముల కుంభకోణంపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. తక్షణమే విచారణ జరిపి, చర్యలు చేపట్టాలని సీఎం కార్యాలయం ఆదేశించింది. హైదరాబాద్ శివార్లలోని కందుకూరు మండలం తిమ్మాపూర్‌లో 200 కోట్ల విలువైన 40 ఎకరాల భూదాన భూములు అన్యాక్రాంతంపై సోమవారం 'ఆంధ్రజ్యోతి' కథనాన్ని ప్రచురించిన సంగతి తెలిసిందే. గత ప్రభుత్వ హయాంలో ఎన్నికలకు ముందు బడా నేతలు బినామీలను అడ్డుపెట్టుకుని భూదాన భూములను దొడ్డిదారిన పట్టా భూములుగా మార్చిన వైనంపై 'నాయకుల భూదాహం.. అధికారుల భూదానం' శీర్షికతో ప్రచురితమైన కథనం కలకలం రేపింది. ఈ కథనంపై స్పందించిన సీఎంవో తక్షణమే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించింది. ఆ ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం చర్యలకు దిగింది. ఈ కుంభకోణం వెనక ఎవరు ఉన్నా వదిలిపెట్టొద్దని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ శశాంక్ ఆదేశాల మేరకు ఇన్‌చార్జి ఆర్డీవో అనంతరెడ్డి, తహసీల్దారు కె.గోపాల్, సీఐ సీతారామ్, రెవెన్యూ సర్వే అధికారులు సోమవారం ఉదయం ఈ భూములను పరిశీలించారు. గ్రామంలోని భూదాన భూములన్నింటినీ సర్వే చేయడం ప్రారంభించారు. సర్వే సమయంలో స్థానిక పోలీసుల సహకారం తీసుకున్నారు. తిమ్మాపూర్ భూముల పరిశీలన అనంతరం రెవెన్యూ, పోలీసు అధికారులు ఉన్నతాధికారులతో భేటీ అయ్యారు. గ్రామంలో మొత్తం భూదాన భూముల్లో ధరణికి ముందు ఎంత భూమి చేతులు మారింది? తర్వాత ఎంత మారింది? అనేదానిపై వివరాలు సేకరిస్తున్నారు. ఈ భూముల రికార్డులను ఎలా మార్చారనేదానిపైనా విచారణ చేపట్టారు. ఈ 40 ఎకరాలు కాకుండా మిగతా భూములకు సంబంధించిన రికార్డు కూడా మార్చే ప్రయత్నం ఏమైనా చేశారా? అని పరిశీలిస్తున్నారు. మరోవైపు తిమ్మాపూర్‌లోని భూదాన భూముల వివరాల పంపించాలంటూ రెవెన్యూ అధికారులు భూదాన బోర్డుకు లేఖ రాశారు.

### ఇళ్ల స్థలాలకు కేటాయింపు?

అన్యాక్రాంతమైన ఈ 40 ఎకరాల భూములను తిరిగి స్వాధీనం చేసుకుని ఇందులో పేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలిసింది. సాధారణంగా అసైన్డ్, భూదాన భూములు అన్యాక్రాంతమైతే ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకుని లబ్ధిదారులకే ఇవ్వాలని చట్టం చెబుతోంది. అయితే లబ్ధిదారులు ఉద్దేశపూర్వకంగా దీన్ని ఇతరులకు విక్రయిస్తే ప్రభుత్వం స్వాధీనం చేసుకుని.. వాటిని ఇతర పేదలకు పంపిణీ చేసే అవకాశం ఉంది. దీంతో తిమ్మాపూర్ భూముల్లో పేదలకు ఇళ్లపట్టాలు ఇవ్వాలని సర్కారు భావిస్తున్నట్లు సమాచారం.

# హాట్ టాపిక్‌గా కేసీఆర్ మౌనం

(మొదటి పేజీ తరువాయి)

గులాబీ బాస్ భావిస్తున్నట్లు చెబుతున్నారు. అందుకే రాష్ట్రంలో ఎన్నో ఇష్యూస్ ఉన్నా విపక్ష నేతగా ఉన్న కేసీఆర్ సైలెంట్గానే ఉంటున్నారని చెప్పుకొస్తున్నారు. గడువు ఇవ్వకుండా ప్రభుత్వ వైఫల్యాలను విమర్శిస్తే ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్తాయని భావిస్తున్నారట కేసీఆర్.మీడియా ముందు కనిపించకపోయినా ఫాంహౌస్ నుంచే పార్టీ నేతల ద్వారానే రాజకీయాలను నడిపిస్తున్నారు కేసీఆర్. సీఎం రేవంత్ రెడ్డి సహా నేతలంతా కేసీఆర్ టార్గెట్గా రెచ్చగొట్టేలా విమర్శలు చేస్తున్నా కాంగ్రెస్ నేతల ట్రాప్లో పడటం లేదు గులాబీ దళపతి. అయితే మరో మూడు నెలల్లో సార్ ఫీల్డ్‌లోకి దిగుతారని చర్చించుకుంటున్నారు బీఆర్ఎస్ లీడర్లు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై డిసెంబర్ 7నాటికి ఏడాది పూర్తికానుంది. ఆ తర్వాతే కేసీఆర్ ప్రజా ఉద్యమాలకు మొదలుపెడుతారని అంటున్నారు.ఓ వైపు ప్రభుత్వ తీరుపై పోరాటం చేస్తూనే.. పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టే వ్యూహరచన చేస్తున్నారట కేసీఆర్. బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం ఏప్రిల్ 27వరకు సభ్యత్వ నమోదు, పార్టీ కమిటీల నియామకాన్ని పూర్తి చేసి..ఇక ప్రభుత్వ వైఫల్యాలపై కార్యక్రమాలు చేపట్టాలని భావిస్తున్నారట. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయినా అమలు చేయని హామీలపై భారీ సభ నిర్వహించాలని కూడా గులాబీ పార్టీ భావిస్తున్నట్లు సమాచారం. సెంటిమెంట్లకు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చే కేసీఆర్ పీడ దినాలు అయిపోయాక సంక్రాంతి తర్వాత..ప్రజాక్షేత్రంలోకి దిగాలని నిర్ణయించుకున్నారట.

# ప్రజా పాలన కాదు.. ప్రజా పీడన

(మొదటి పేజీ తరువాయి)

జరిగిందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, దీని వెనుక రేవంత్ ప్రభుత్వం కుట్ర ఉందని ఆరోపించారు. రేవంత్‌కు మెదడు నిండా విషం తప్ప.. విజన్ లేదని ఎద్దేవా చేశారు. సెలవులు కావాలన్నందుకు పోలీసులను సర్వీసు నుండి తొలగిస్తారా అని నిలదీశారు. "రాష్ట్రంలో రక్షకభటులకే రక్షణ లేని రాక్షసపాలన నడుస్తోంది. నేరస్తుడు పాలకుడైతే రేవంత్ పాలన లాగా ఉంటుంది" అని ఎద్దేవా చేశారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తన స్థాయిని తగ్గించుకొని వ్యవహరిస్తున్నారని, ఆయన కేంద్ర సహాయ మంత్రిగా కాకుండా.. ఈ రాష్ట్ర సీఎంకు సహాయ మంత్రిగా పనిచేస్తున్నారని ఎద్దేవాచేశారు. "తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తోందా.. ఆర్ఎస(రేవంత్, సంజయ్) బ్రదర్స్ ప్రభుత్వం నడుస్తోందా"అని ప్రశ్నించారు.

# రియల్ బూమ్ కాదు రియల్ బాంబు: కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

కళకళలాడే రిజిస్ట్రేషన్ కార్యాలయాలు నేడు విలవిలలాడుతున్నాయి. పదినెలల కాంగ్రెస్ పాపపు పాలనలో రాష్ట్రానికి ప్రతిరోజు నష్టమే'అని కేటీఆర్ ట్వీట్‌లో దుయ్యబట్టారు.


# ఆయిల్ పామ్ టన్నుకు రూ.20వేలు!

**కేంద్రం చెల్లించేలా కృషి చేస్తా**

**రాష్ట్రంలో సాగుకు ఢోకా లేదు: తుమ్మల**

**దమ్మపేట, అక్టోబరు 28:** ఆయిల్ పామ్ టన్ను గెలలకు కేంద్రప్రభుత్వం రూ.20వేలు చెల్లించేలా కృషి చేస్తానని, ఒకవేళ అంతర్జాతీయ మార్కెట్‌లో ఆయిల్ పామ్ రేటు పడిపోయినా ఆ లోటును ప్రభుత్వమే భర్తీ చేసి రైతులకు రూ.20వేలు చెల్లించేలా నిబంధనలు రూపొందించాలని కేంద్రాన్ని కోరుతానని మంత్రి తుమ్మల అన్నారు. ఇందుకు పామాయిల్ సాగు చేస్తున్న రాష్ట్రాలతో కలిసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. ఆయిల్ పామ్ సాగుపై ఇటీవలి మలేసియా పర్యటన వివరాలను ఆయన భద్రాద్రి జిల్లా దమ్మపేట మండలం గండుగులపల్లిలోని తన నివాసంలో వివరించారు. అల్యూమినియం గెడలతో గెలలు కోసే సమయంలో విద్యుత్ ప్రమాదాలు జరగుతున్నాయని, ఈ సమస్య పరిష్కారానికి మలేసియాలో ఫైబర్ గెడలను వినియోగిస్తున్నారని, వాటిని తెప్పించి రైతులకు సబ్సిడీపై అందిస్తామని తుమ్మల తెలిపారు.

# ఆంధ్ర మహిళా సభ కళాశాలలో ఆరంభం ప్రేరణ కార్యక్రమం




సికింద్రాబాద్, సెప్టెంబర్ 28 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీ ప్రాంగణంలోని దుర్గాబాయి దేశముఖ్ కళాశాల లో నూతనంగా ఎం.బీ.ఏ కోర్స్ లో (2024-2026) చేరిన విద్యార్థులకు "ఆరంభ్ "" పేరుతో విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఆంధ్ర మహిళా సభ స్కూల్ ఆఫ్ ఇన్ఫర్మాటిక్స్ కళాశాల సెమినార్ హాల్లో ప్రేరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ కె.విజయలక్ష్మి విద్యార్థినులను వారి తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ, దుర్గాబాయి దేశు ముఖ్ మహిళా సాధికారతే ధ్యేయంగా పురుడు పోసుకున్న సంస్థ ఈ కళాశాల అంటూ ఇక్కడ మీ ఆశలు, మీ పిల్లల ఆశయాలు సిద్ధిస్తాయన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ ఎస్. ఆనంద్ రెడ్డి (హెడ్, ఎల్ %ఆ% ఓ. డి., హీటిరో) మాట్లాడుతూ, మేనేజ్ మెంట్ లో, మేనేజ్, మెన్ %ఆ% టి అంటే టాస్క్ అండ్ అనే మూడు ముఖ్య భాగాలు ఉన్నాయంటూ, దీనిలో దేన్ని మేనేజ్ చేయాలి, దానికై నిన్ను నీవు ఎలా మేనేజ్ చేసుకోవాలి, టాస్క్ ని ఫలప్రదంగ ఎలా మేనేజ్ చేయాలి ఇది మాత్రమే అంటూ, కానీ దీనికై నిన్ను నీవు మానేజ్ చేసుకుంటూ అవంతరాల ను ఎదుర్కొనే క్రమంలో నీ బలహీనతల పై పోరాడుతూ, సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం ముఖ్యమన్నారు. మేనేజ్ మెంట్ (ఎంబీఏ) కోర్సు ప్రణాళిక బద్ధమైన దనీ ఆ ప్రణాళికను మీకు మీరే తయారు చేసుకొని, కమ్యూనికేషన్ స్కిల్స్ తో నైపుణ్యాలను మెరుగుపరచుకుంటూ అవకాశాన్ని అందిపుచ్చుకోవడం అత్యవసరమంటూ అధ్యాపకులు మీకు మార్గ నిర్దేశం చేస్తారన్నారు, దానికి తగ్గట్టుగా చెప్పిన చిన్న కథ అందరిని ఆద్యంతం వినేలా మాత్రమే కాక సిద్ధంగా ఉండాలన్న ప్రేరణను ఇచ్చింది. కళాశాల చైర్ పర్సన్ డాక్టర్ ఏ.రమాదేవి మాట్లాడుతూ సాంప్రదాయక కోర్సులలో సబ్జెక్టు పై లోతైన పరిజ్ఞానాన్ని ఆర్జిస్తారు కానీ ఎంబీఏ మాత్రం బిజినెస్, ఫైనాన్స్,ఎంట్రీ పీనియర్ వంటి పలు విభాగాలపై అవగాహన కలిగిస్తుందన్నారు. మొదటినుండి కష్టపడడం అలవరచు కొంటే విజయం తనంతట తానే వస్తుందనీ, మీ విజయ సాధనలో మేమంతా తోడున్నామన్నారు. సంస్థ అధ్యక్షులు ఉషా కందా మాట్లాడుతూ ముఖ్య అతిథి మేనేజ్మెంట్ అంటే అంటూ మేనేజ్ మెంట్ ని విపులీకరించిన విధానం అన్ని సందేహాలను ప్రక్కకు నెట్టి అర్థవంతమైన భావాన్ని ఇచ్చిందన్నారు. మా డైరెక్టర్, అధ్యాపక బృందం, ఇలాంటి ప్రేరణ కలిగించే వ్యక్తుల ప్రసంగాలు మీ లక్ష్యసాధనకు తోడవుతా యంటూ ఆల్ ది బెస్ట్ చెప్పారు. కళాశాల సెక్రటరీ వై. సత్యనారాయణ విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు ఈ కళాశాలను ఎంచుకొని మంచిపనీ చేశారన్నారు. మేము మీ ఆశలు, మా విద్యార్తినుల లక్ష్యసాధనలో మా వంతు సహకారం ఉంటుందన్నారు.

కళాశాల కార్యక్రమానికి హాజరైన తల్లిదండ్రులు మీ మాటలు, ముఖ్య వక్త మాటలు మా మనసుకు హత్తు కోవడమే కాదు, మా అమ్మాయి భవిష్యత్తు కళ్ళ ముందు ఉంచిన్ది అంటూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. కొంతమంది విద్యార్థినులు తాము పోటీ పరీక్షలు రాయడానికి వచ్చినప్పుడు కళాశాల ప్రాంగణానికి ముగ్దుల మయ్యామని, ఎంబీఏ ఇక్కడే చదవాలని నిర్ణయించుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల పాలకవర్గ సభ్యులు ప్రొఫెసర్ సి.వి.రామ్మోహన్ రావు, విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పరిపాలన వచ్చాక మహిళలకు మరింత ప్రాధాన్యత పెరిగింది

### డిప్యూటీ మేయర్ మోత శ్రీలత శోభన్ రెడ్డి

సికింద్రాబాద్, అక్టోబర్ 28 (వాయిస్ టుడే ప్రతినిధి): కాంగ్రెస్ పరిపాలన వచ్చాక మహిళలకు మరింత ప్రాధాన్యత పెరిగిందని హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శుభన్ రెడ్డి అన్నారు. చిలకలగూడ లో జరిగిన కాంగ్రెస్ సేవాదళ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మోతే శ్రీలత శోభన్ రెడ్డి హాజరై పలువురు మహిళా కార్యకర్తలను దాదాపు 150 మందికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు, ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి పురోగతికి కాంగ్రెస్ ప్రభుత్వం వివిధ రకాల సహాయ సహకారాలు అందిస్తూ మహిళలను అన్ని రంగాల్లో రాణించాలని ఇందిరా మహిళా శక్తి స్కీం, మహిళా గ్రూపులకు వడ్డీ లేని రుణాలను మంజూరు చేస్తూ వారి అభివృద్ధికి గౌరవానికి పెద్దపీట వేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు జితేందర్, రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ జనరల్ సెక్రెటరీ రేణు కుమార్, యంగ్ బ్రిగేడియర్ రాష్ట్ర యువ నాయకుడు తెళ్ళ శ్రవణ్ కుమార్, సేవా దళ్ జనరల్ సెక్రెటరీ రామని, సికింద్రాబాద్ నియోజకవర్గ అసెంబ్లీ అధ్యక్షుడు ప్రదీప్ చంద్ర, కాంగ్రెస్ మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ స్థలాలను పరిశీలించిన పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: పటాన్ చెరు నియోజకవర్గం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని నవ్య రోడ్డులో నూతనంగా నిర్మించనున్న పోలీస్ స్టేషన్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మున్సిపల్ కార్యాలయానికి సంబంధించిన స్థలాలను పరిశీలించిన పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. పాఠశాలకు రెండు ఎకరాలు, పోలీస్ స్టేషన్ కు రెండు ఎకరాలు, మున్సిపల్ కార్యాలయానికి ఎకరాలు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఎవరికి ఇబ్బందులు తలెత్తకుండా పనులు ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. మూడు శాఖలు సమన్వయంతో పని చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, ఎమ్మార్వో రాధా, సీఐ నాగరాజు, స్థానిక కౌన్సిలర్లు, అధికారులు.

## శిఖర ప్రతిష్ట మహోత్సవంలో "కాట దంపతులు



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: పటాన్ చెరు మండలం లక్డారం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ రాజగోపుర కుంభాభిషేక శివపంచాయతన అభయాంజనేయ స్వామి స్థిర ప్రతిష్ట మరియు శిఖర ప్రతిష్టన మహోత్సవ ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్న పటాన్ చెరు నియోజకవర్గ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ మరియు వారి సతీమణి సంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు కాట సుధాశ్రీనివాస్ గౌడ్ ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ పాలకమండలి సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం చైర్మన్ గోపాల్ రెడ్డి పాలకమండలి సభ్యులు మధు పంతులు, లక్ష్మారెడ్డి,రవీందర్ గౌడ్, సాగర్, గంగమ్మ ,మరియు గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు ,మహిళలు భక్తులు పాల్గొన్నారు.



## మరో ఐదు గిన్నిస్ రికార్డుల లక్ష్యంగా ప్రదర్శన

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ సీఎస్ఈ పూర్వ విద్యార్థిని ఇన్ (2016-20) శివాలి జోహ్రీ శ్రీవాస్తవ, ఆమె తల్లి కవితా జోహ్రీ శ్రీవాస్తవలు మరో ఐదు కొత్త గిన్నిస్ వరల్డ్ రికార్డులను బద్దలు కొట్టాలని లక్షించి, ప్రపంచంలోనే అతిపెద్ద ఒరిగామి ప్రదర్శనను గీతం ప్రాంగణంలో సోమవారం ఏర్పాటు చేశారు. ఒరిగామితో రూపొందించిన 4,700 కుందేళ్లు, 4,500 తాబేళ్లు, 4,009 నెక్ బో (లాయర్లు మెడకు పెట్టుకునేది) 7,200 కార్లు, 3,730 సీల్ ఫిష్-లను వారు ప్రదర్శించారు. ఈ రికార్డులకు స్వతంత్ర న్యాయ నిర్ణేతలు స్వయంగా చూసి, క్షుణ్ణంగా లెక్కించి, ఖరారు చేశారు. ఈ రికార్డుల సీడీలను ఆమూలాగ్రం పరిశీలించాక గిన్నిస్ వరల్డ్ రికార్డులను ప్రకటిస్తారు. ఇంతకు మునుపు శివాలి కుటుంబం దాదాపు 19 గిన్నిస్ రికార్డులు, 15 అసిస్ట్ వరల్డ్ రికార్డులు, నాలుగు యూనిక్ వరల్డ్ రికార్డులను సాధించిన విషయం విదితమే. శివాలి కుటుంబ ఈ ప్రయత్నం సఫలం కావాలని గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్టాటిస్టిక్స్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.మల్లికార్జునరెడ్డి, పలు విభాగాధిపతులు, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు ఆకాంక్షించారు.

## మార్కండేయ శివాలయం ముఖద్వారానికి భూమి పూజలో పాల్గొన్న ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పరమేశ్వర్ రెడ్డి



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- రామంతాపూర్ ఇందిరానగర్ మార్కండేయ శివాలయం ముఖ ద్వారానికి డి మార్ట్ దగ్గర భూమి పూజ చేసిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమంలో మార్కండేయ పద్మశాలి సంఘం ప్రతినిధులు అధ్యక్షులు చిక్క సత్యనారాయణ, రాం నర్సయ్య,కోశాధికారి గజం మురళి,చైర్మన్ జన్ను వెంకటయ్య,వైస్ చైర్మన్ వనంయాదగిరి, తౌఫిక్,రఫీక్ ,వల్లపు శ్రీకాంత్ యాదవ్,ఉపేందర్ రెడ్డి,నామ్ రాజ్ రెడ్డి,గరిక సుధాకర్,పూస



సత్యనారాయణ, సందీప్,భాస్కర్ ,సతీష్ గౌడ్,జిల్లు,సాయి యాదవ్,శోభ ,సంధ్య రాణి, అంబికా, శోభ,గాయిత్రి,నయీమ్,అరుణ్ సాయి,సభ్యులు గుర్రం రఘు,రాపోలు భిక్షమయ్య,వర్కలా స్వామి,వర్కలా పెంటయ్య,అలె రమేష్ ,రాపోలు శేఖర్,చెన్న వీరేశం,కొండా కృష్ణమూర్తి,సకినాల కృష్ పాల్గొన్నారు.



## మేడిపల్లిలో బహుజన్ సమాజ్ పార్టీ ముఖ్య సమావేశం

### అధ్యక్షతన మేడ్చల్ జిల్లా బి.ఎస్.పి అధ్యక్షుడు బానోతు రవీందర్ నాయక్

వాయిస్ టుడే న్యూస్, అక్టోబర్ 28 మేడిపల్లి : మేడ్చల్ జిల్లా బి.ఎస్.పి ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు బానోత్ రవీందర్ నాయక్ అధ్యక్షతన మేడిపల్లి జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కోఆర్డినేటర్ గౌరవనీయులు ఇబ్రహీం శేఖర్,విశిష్ట అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరవనీయులు శీలం అనిత రెడ్డి,అతిథులుగా జిల్లా ఇన్చార్జి గౌడ సుదర్శన్ హాజరైనారు.ఈ సమావేశం లో రాష్ట్ర కోఆర్డినేటర్ ఇబ్రహీం శేఖర్ మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాలు ఇంకా పేదరికంలోనే మగ్గుతూ ఉన్నారు బహుజనులైన వారు మాత్రమే అన్యాయాలకు అవిద్యకు గురవుతున్నారు బడా బాబులు వారి వారి వ్యాపారాలు పెంచుకుంటూ అధికారంలో ఉంటూ వారు మాత్రమే బాగుపడుతున్నారని మనందరం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. జిల్లా అధ్యక్షులు రవీందర్ నాయక్ మాట్లాడుతూ.. ఈ మనువాద పార్టీలను అంతమొందించాలంటే బహుజనులమైన మనం ఏకమయి పోరాటం చేయాల్సిన అవసరం ఉన్నదని జిల్లాలోని అన్ని సెక్టార్ బూతులు కంప్లీట్ చేయాలని జిల్లా నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రములో జిల్లా ఉపాధ్యక్షులు మల్లేష్, జిల్లా ప్రధానకార్యదర్శి సుక్క దయానంద్, జిల్లా కోశాధికారి రాజయ్య, జిల్లా ఈసి సభ్యులు రగిరి జ్ఞానేశ్వర్, జిల్లా ఈసి సభ్యులు ఎస్ కె వలీ,జిల్లా బాంసెఫ్ సుల్తాన్ రఘు, మేడ్చల్ అసెంబ్లీ ఇంచార్జ్ మల్లె పోగు విజయరాజు, ఉప్పల్ అసెంబ్లీ ఇంచార్జ్ కొండ అప్పారావు, గోవర్ధన్ గ్యార, ఇంద్రల నర్సింగరావు, బాబు తదితరులు పాల్గొన్నారు.



## పర్వతపూర్ హిందు వైకుంఠధామంలో మౌలిక వసతులు కల్పించాలి

### ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన రామబ్రహ్మం

వాయిస్ టుడే న్యూస్, అక్టోబర్ 28 మేడిపల్లి : పర్వతపూర్ హిందూ స్మశానవాటికలో మౌలిక వసతులు కల్పించాలని విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని బాత్రూమ్ డోర్స్, సీసీ రోడ్ తో పాటు వారానికి ఒకరోజు మొక్కలు, గడి శుభ్రం చేయాలని సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో మేయర్ అమరసింగ్ కి కమిషనర్ త్రీలేశ్వర్ రావు కి డి.ఈ హరినాథ్ గౌడ్ కి ఫిర్యాదు చేయడంతో వారు అతి త్వరలో లొనే పరిష్కరిస్తాం అని హామీ ఇచ్చారని తెలిపారు.



## సదర్ సమ్మేళన కార్యక్రమానికి రండి..

### తోటకూర వజ్రేష్ యాదవ్, మేయర్ అజయ్ యాదవ్‌ని ఆహ్వానించిన యాదవ సంఘం ప్రతినిధులు

వాయిస్ టుడే న్యూస్, అక్టోబర్ 28 మేడిపల్లి : 01/11/2024న జరిగే సదర్ సమ్మేళన కార్యక్రమానికి మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ని మరియు బిఎంసి మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ని ఆహ్వానించిన పీఎంసీ యాదవ సంఘం ప్రతినిధులు వచ్చే నెల ఒకటో తారీకున మేడిపల్లిలో జరిగే సదర్ సమ్మేళనం కార్యక్రమం విజయవంతంగా జరుపుకోవాలని కోరిన తోటకూర వజ్రేష్ యాదవ్,ఆహ్వానించి వారు యాదవ సంఘం అధ్యక్షుడు పాశం బుచ్చియాదవ్,గుండెబోయిన అయోధ్య యాదవ్, గుండాల సత్యనారాయణ యాదవ్,పాశం రాజు యాదవ్,ఐలయ్య యాదవ్,పాశం సత్యం యాదవ్,చింతల వెంకటేష్ యాదవ్, అత్తిలి మూని నాగేష్ యాదవ్,మరియు సుధీర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## ఏనుగు సుదర్శన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన గ్రూప్ వన్ అభ్యర్థులు

### ఆత్మీయత చూపి అక్కున చేర్చుకున్న సుదర్శన్ రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటాం

వాయిస్ టుడే న్యూస్, అక్టోబర్ 28 ఘట్కేసర్ : ఆత్మీయ ఆలింగనాలు భావోద్వేగాల సమ్మేళనం వైఎస్ఆర్ ట్రస్ట్ గ్రూప్ వన్ అభ్యర్థుల వసతి కేంద్రం.. తెలంగాణ రాష్ట్రంలో అనేక ప్రాంతాల నుండి గ్రూప్ వన్ పరీక్షల కొరకు సంవత్సరాల పాటు తాము పడిన శ్రమకు అత్యంత ముఖ్యమైన పరీక్ష రోజుల్లో నాణ్యమైన భోజనం వసతులు కల్పించి అండగా నిలిచిన ఏనుగు సుదర్శన్ రెడ్డి పట్ల భావోద్వేగ కృతజ్ఞతలు ప్రకటించిన గ్రూప్ వన్ అభ్యర్థులు. తెలంగాణలో ఉండే వాడుక పదం తిన్నరేవును మరవద్దు,అదే విధంగా తమకు ఆత్మీయతను పంచిన సుదర్శన్ రెడ్డి ని జీవితాంతం మరవం.పుట్టుక నీది,చావు నీది బ్రతుకంతా ప్రజలది అనే కాళోజీ లిఖించిన అక్షరాలు వైఎస్ఆర్ కి అంకితం.వికృత రాజకీయాల్లో విలువలు కలిగిన నేత సుదర్శన్ రెడ్డి భవిత మహోన్నత శిఖరాలు అధిరోహించాలి అని అన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
మంగళవారం, 29 అక్టోబరు 2024

# శ్రీరామ్ నగర్ కాలనీలో హాస్టల్స్‌ను నిషేధించాలని నిరసన







## కాలనీ వాసుల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

శేరిలింగంపల్లి, అక్టోబర్ 28(వాయిస్ టుడే): శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరాం నగర్ ఏ బ్లాక్ కాలనిలో హాస్టల్స్ ఏర్పాటును నిరసిస్తూ కాలనీ వాసుల ఆధ్వర్యంలో సోమవారం రోజు కాలనిలో ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు శివకుమార్ మాట్లాడుతూ కమర్షియల్ హాస్టల్స్ ఏర్పాటు వల్ల కాలనిలో నివాసం ఉండే సాధారణ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆరోపించారు. తాగడానికి నీరు సరిపోవడం లేదని, డ్రైనేజి సమస్య ఏర్పడుతుందని అన్నారు. హాస్టల్స్ లో ఉండే వారు రాత్రుల్లో తాగి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని, కాలనీ లో ఎవరు వచ్చి ఎవరు పోతున్నారో తెలియడం లేదని, గొడవలు, దొంగతనాలు జరుగుతున్నాయని, మత్తు పదార్థాలకు అలవాటు పాడి కాలనిలో న్యూసెన్స్ సృష్టిస్తున్నారని, జీ.హెచ్.ఎం.సి అధికారులకు పోలీసులకు పిర్యాదులు కూడా చేశామని అన్నారు. ట్రాఫిక్ సమస్య తో పాటు పార్కింగ్ సౌకర్యాలు లేకపోవడం తో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. హాస్టల్స్ ఏర్పాటు కు కాలనీ వాసులు తమ ఇండ్లను హాస్టల్స్ కు ఇవ్వొద్దని కాలనీ వాసులకు విజ్ఞప్తి చేశారు. ఈ నిరసన కార్యక్రమానికి సి బ్లాక్ సభ్యులు కూడా పూర్తి మద్దతు నిస్తున్నట్లు తెలిపారు.హాస్టల్స్ వద్దు, రెసిడెన్సియల్ ముద్దు అని స్లొగన్స్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విజయ లక్ష్మి, వాణి, వరాలు, శ్రీదేవి, లక్ష్మి, మాదవి, కవిత, శ్రీదేవి, దేవిక, వర్కింగ్ ప్రెసిడెంట్ మేడిశెట్టి రాము, ప్రసాద్ రావు, శ్రీనివాస్, మల్లేష్, రమణ, చంద్రమౌళి, తిరుపతి, నర్సింహా రెడ్డి, రవి, భాస్కర్ రావు, అవుదేశ్ నారాయణ, బంగారెడ్డి, పాత్రుడు, ఈశ్వరయ్య, పుల్లయ్య, కృష్ణ మూర్తి, సంజీవ రెడ్డి, మల్లయ్య, నాగేశ్వర్ రావు, మూర్తి, మహేందర్ సింగ్, ఉన్ని, రఫీ, కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## మార్కండేయ శివాలయం ముఖద్వారానికి భూమి పూజ

### ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే రామంతాపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీ వాణి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- రామంతాపూర్ ఇందిరానగర్ మార్కండేయ శివాలయం ముఖ ద్వారానికి డి మార్ట్ దగ్గర భూమి పూజ చేసిన ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్, రామంతాపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు, రామంతపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు బండారు వెంకట్రావు, రామంతాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి, పద్మశాలి సంఘం సంయుక్త కార్యదర్శి, వులుగొండ నారాయణదాసులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మార్కండేయ పద్మశాలి సంఘం ప్రతినిధులు అధ్యక్షులు చిక్క సత్యనారాయణ,రాం నర్సయ్య ,కోశాధికారి గజం మురళి,చైర్మన్ జన్ను వెంకటయ్య,గుర్రం రఘు,రాపోలు భిక్షమయ్య,వర్కలా స్వామి,వర్కలా పెంటయ్య,అలె రమేష్,రాపోలు శేఖర్ ,చెన్న వీరేశం,కొండా కృష్ణమూర్తి,సకినాల కృష్ణ, పాల్గొన్నారు.



## ఎదురులేని హర్యానా స్టీలర్స్

**దబంగ్ ఢిల్లీపై 41-34తో ఘన విజయం**

**ప్రొ కబడ్డీ లీగ్ సీజన్ 11**

**గత సీజన్ ఫైనలిస్ట్ హర్యానా స్టీలర్స్ అదరగొట్టింది**

ప్రొ కబడ్డీ లీగ్ 11వ సీజన్‌లో రెండో విజయాన్ని నమోదు చేసింది. సోమవారం హైదరాబాద్‌లోని జిఎంసీ బాలయోగి ఇండోర్ స్టేడియంలో జరిగిన లీగ్ దశ మ్యాచ్‌లో దబంగ్ ఢిల్లీపై హర్యానా స్టీలర్స్ పంజా విసిరింది. 41-34తో తిరుగులేని ప్రదర్శన చేసిన హర్యానా స్టీలర్స్ ఏడు పాయింట్ల తేడాతో ఘన విజయం సాధించింది. హర్యానా స్టీలర్స్ ఆటగాళ్లలో ఆల్‌రౌండర్ మహ్మద్‌రెజా (10 పాయింట్లు) సూపర్‌టెన్ షోతో మెరువగా.. శివమ్ (8 పాయింట్లు), జైదీప్ (5 పాయింట్లు) రాణించారు. దబంగ్ ఢిల్లీ తరఫున ఆషు మాలిక్ (13 పాయింట్లు), వినయ్ వీరేందర్ (8 పాయింట్లు) పోరాడినా ఫలితం దక్కలేదు. నాలుగు మ్యాచుల్లో దబంగ్ ఢిల్లీకి ఇది రెండో పరాజయం కాగా. మూడు మ్యాచుల్లో హర్యానా స్టీలర్స్‌కు ఇది రెండో విజయం.



## శ్రీ శ్రీ ధన్వంతరి స్వామీ విగ్రహ ప్రతిష్ట, కళ్యాణం లో పాల్గొన్న ఎమ్మెల్యే , కార్పొరేటర్

కూకట్‌పల్లి, అక్టోబర్ 28(వాయిస్ టుడే ) బాలానగర్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ శ్రీ సాయి నాగేంద్రాలయములో ధన్వంతరి స్వామీ వారి విగ్రహ ప్రతిష్ట మరియు స్వామీ వారి సామూహిక కళ్యాణం లో భాగంగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మరియు బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి దేవాలయ నిర్మాణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అంబటి సునీల్,దేవాలయ నిర్మాణం మరియు విగ్రహ దాత పి.త్రికోటేశ్వర రావు తోపాటు నాయకులు మందడి సుధాకర్ రెడ్డి,బొట్టు విష్ణు,దేవులపల్లి కృష్ణామూర్తి,వెంకటేశ్వర్లు,రంగంపేట్ శ్రీనివాస్ ముదిరాజ్,బాజని నాగేందర్ గౌడ్,ప్రేమ్ కుమార్,యం.సుధాకర్ పాల్గొన్నారు .

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పరెడ్డిని పరామర్శించిన బండి రమేష్

కూకట్‌పల్లి, అక్టోబర్ 28(వాయిస్ టుడే): కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డిని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పరామర్శించారు. పుష్పరెడ్డి కి ఇటీవల అనారోగ్యానికి గురి అయ్యారు. మోకాళ్ళకు ఇటీవలే శస్త్ర చికిత్స చేయించుకున్నారు. దీంతో బండి రమేష్ బాలనగర్ లోని ఆమె నివాసంలో సోమవారం కలిసి పరామర్శించారు. త్వరగా కోలుకొని పార్టీ కార్యక్రమంలో యధావిధిగా చురుగ్గా పాల్గొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పటోళ్ల నాగిరెడ్డి, కొప్పిశెట్టి దినేష్ కుమార్, శ్రీకాంత్ పటేల్, యుగంధర్ ,అస్లాం, అరుణ్, నయీామ్ ,కిట్టు, మధు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.






## రాజకీయాలకు ప్రత్యామ్నాయంగా 'తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ'

### ఆవిర్భావ సభలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జిలుకర రవికుమార్

హిమాయత్‌నగర్ : అక్టోబర్28 ( వాయిస్ టుడే ) ప్రస్తుత రాజకీయాలకు ప్రత్యామ్నాయంగా తమ పార్టీ అవతరించబోతుందని తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జిలుకర రవికుమార్ స్పష్టం చేశారు. ఇతర పార్టీల నాయకులు ప్రజలను ప్రలోభాలు పెట్టి అధికార రావడం కోసం ఎంతకైనా దిగజారుతున్నారని తమ పార్టీ వాటికి విరుద్ధంగా ఉంటుందన్నారు. యువత రాజకీయాల వైపు రాణించేలా తమ పార్టీ తరుపున ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేస్తామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేలా తమ పార్టీ తరపున రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామన్నారు. నవంబర్ నెలలో హైదరాబాద్ నగరం నడిబొడ్డున ఎల్బీ స్టేడియంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి తమ పార్టీ విధి విధానాలను ప్రకటిస్తామని వెల్లడించారు. ప్రజల అభివృద్ధి లక్ష్యంగా పార్టీలు, ప్రభుత్వాలు పని చేయాలని అన్నారు. అప్పుడే ప్రజలకు రాజకీయాలపై విశ్వాసం కలుగుతుందని స్పష్టం చేశారు. తెలంగాణ వ్యాప్తంగా పార్టీని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి, రానున్న ఎన్నికల్లో అధికారమే రావడమే ధ్యేయంగా పనిచేస్తామని తెలిపారు. తప్పుడు హామీలతో కాలం వెళ్లదీస్తున్న పాలకులకు ప్రజలు తగ్గిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయని అన్నారు. 2028 వరకు రాష్ట్రంలో బలమైన శక్తిగా ఎదుగుతాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి శ్యామ్ రావు, సోమయ్య, బి.రవికుమార్, నరేందర్, రత్న రాజ్, జి.శైలేష్, బంగారి రమేష్, జ్ఞానేందర్ పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు ఎమ్మెల్యే పల్లాతో కలిసి గంగుల లక్ష్మీనర్సమ్మకు నివాళులు



రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి తన అన్నలు వద్దిరాజు కిషన్, వద్దిరాజు దేవేందర్, సన్నిహితులు వీ.ప్రకాష్,మర్రి రంగారావు,మరికల్ పోత సుధీర్ కుమార్,ఊసా రఘు,చల్లా హరిశంకర్, జల్లేపల్లి వెంకటేశ్వర రావులతో కలిసి గంగుల లక్ష్మీనర్సమ్మకు ఘనంగా నివాళులర్పించారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాతృమూర్తి లక్ష్మీనర్సమ్మ ఈనెల 22వతేదీన మృతి చెందిన విషయం తెలిసిందే. ఎంపీ రవిచంద్ర ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డి, ప్రకాష్ తదితర ప్రముఖులతో కలిసి సోమవారం రాత్రి కరీంనగర్ లోని వారి నివాసానికి వెళ్లి లక్ష్మీనర్సమ్మ చిత్రపటానికి పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించి,ఆమె కుమారులు గంగుల సుధాకర్, గంగుల వెంకన్న, కమలాకర్, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## దొంగతనం కేసులో ఇద్దరు వ్యక్తులకు 17 నెలల కారాగార జైలు శిక్ష

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి అక్టోబర్ 28: దొంగతనం కేసులో ఇద్దరు వ్యక్తులకు 17 నెలల కారాగారా శిక్ష విధిస్తూ వేములవాడ ప్రథమశ్రేణి న్యాయమూర్తి జ్యోతిర్మయి సోమవారం తీర్పు వెల్లడించినట్లు బోయినపల్లి ఎస్.ఐ పృథ్వీందర్ గౌడ్ తెలిపారు. ఈ మేరకు ఎస్.ఐ మాట్లాడుతు....బోయినపల్లి మండలం కోదురుపాక గ్రామంలో ఎల్లమ్మ దేవాలయంలో సంఘ ప్రణయ్ మరియు షైక్ సోహెల్ అనే ఇద్దరు వ్యక్తులు దొంగ తనానికి పాల్పడగా కోదురుపాక గ్రామానికి చెందిన నాగుల నాగరాజు అనే వ్యక్తి పిర్యాదు మేరకు బోయినపల్లి పోలీస్ లు కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్ కి తరలించగా .విచారణ అనంతరం విచారణ అధికారి మహేందర్ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయగా సి ఎం ఎస్ ఎస్. ఐ రవీందర్ నాయుడు ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ రాజేంద్రప్రసాద్ కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టారు. ప్రాసిక్యూషన్ తరుపున విక్రాంత్ కేసు వాదించగా పూర్వపరాలు పరిశీలించిన న్యాయమూర్తి జ్యోతిర్మయి నేరస్తులైన సంఘ ప్రణయ,షైక్ సోహెల్ లకు 17 నెలల కారాగార జైలు శిక్ష విదించినట్లు బోయినపల్లి ఎస్.ఐ తెలిపారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లా టీఎస్ జేయు - ఎన్ యు జే ఐ అధ్యక్షులుగా కొల్లూరి శ్రీనివాస్ ఎన్నిక

**ప్రభుత్వం మీడియా పాలసీని తీసుకురావాలి**

**ఎన్ యు జే ఐ జాతీయ ఉపాధ్యక్షులు పురుషోత్తం నారగౌని**



వాయిస్ టుడే ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా, అక్టోబర్ 28 : ప్రభుత్వం మీడియా పాలసీని తీసుకురావాలని నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ (ఇండియా) ఎన్ యు జే ఐ జాతీయ ఉపాధ్యక్షులు పురుషోత్తం నారగౌని డిమాండ్ చేశారు. సోమవారం వేములవాడ లోని మొదటి బైపాస్ రోడ్ లోని ఇండియా టీవీ కార్యాలయంలో తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్ జేయు) రాజన్న సిరిసిల్ల జిల్లా సర్వ సభ్య సమావేశం జరిగింది సమావేశానికి టీఎస్ జేయు వేములవాడ నియోజకవర్గ అధ్యక్షులు కోడం కనకయ్య అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి టీఎస్ జేయు రాష్ట్ర అధ్యక్షులు మెరుగు చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, కోశాధికారి పాపని నాగరాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పురుషోత్తం మాట్లాడుతూ జర్నలిస్టుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు సంక్షేమ పథకాలతో పాటు హెల్త్ కార్డులు, హౌసింగ్ సొసైటీలు, అక్రిడేషన్లు తదితర అంశాల విషయంలో రాష్ట్ర స్థాయిలో ఒక పాలసీని ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి జర్నలిస్టుకు యజమాన్యాలు జీతాలు ఇవ్వాలని ఆయన కోరారు. మనకోసం మనం జనం కోసం మనంగా జర్నలిస్టులు పనిచేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వం ఒకే జర్నలిస్టు సంఘాన్ని కాకుండా రిజిస్టర్ అయిన అన్ని సంఘాలను గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు ఇళ్ల స్థలాల కోసం ప్రభుత్వమే నేరుగా దరఖాస్తులు స్వీకరించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా కొల్లూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా జి. నరేష్, కోశాధికారిగా సిహెచ్ ప్రవీణ్, ఉపాధ్యక్షులుగా జె. మల్లేశం, టీ. నరసింహ స్వామి, ఏ. శ్రీనివాస్, దూస రాజేందర్, సంయుక్త కార్యదర్శిగా సిహెచ్. దేవదాస్, ఎన్. రామకృష్ణ ఆర్గనైజింగ్ సెక్రెటరీగా కొలగాని చందు,సిహెచ్. బాబు, కార్యవర్గ సభ్యులు ఆర్. రాంప్రసాద్, బి. సంజయ్, బి బాలకృష్ణ, కె. మల్లేష్, జి. గణేష్, సురేష్, నరేష్, సంతోష్, సుల్తాన్ శేఖర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్షులుగా ఎన్నికైన కొల్లూరి శ్రీనివాస్ మాట్లాడుతూ తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా యూనియన్ జాతీయ రాష్ట్ర నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు.

# ఘనంగా ప్రపంచ జూడో దినోత్సవం

## క్రీడలతో మానసిక ఉల్లాసం

## క్రీడాకారులతో ఉండటం జీవితానికి ఆనందాన్ని ఇస్తుంది.

### భారత జూడో సమాఖ్య కోశాధికారి కైలాష్ యాదవ్



వరంగల్ ( వాయిస్ టుడే ) అక్టోబర్ 28: ప్రపంచ జూడో దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా నగరం లోని కెమిస్ట్రీ భవనం లో వరంగల్ జిల్లా జూడో అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం నాడు నిర్వహించడం జరిగింది. ఈ మహోత్సవ కార్యక్రమంలో జిల్లా నలుమూలనుండి సుమారు 240 మంది క్రీడాకారులు పాల్గొనడం జరిగింది.

ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కైలాష్ యాదవ్ హాజరైనారు. కార్యక్రమంలో క్రీడాకారులను ఉద్దేశించి అయన మాట్లాడుతు మొదటగా జూడో క్రీడాకారులకు ప్రపంచ జూడో దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ, క్రీడల ద్వారా క్రీడాకారులకు శారీరక మానసిక రుగ్మతలను రూపుమాపే విధంగా క్రీడలు దోహద పడతాయి అని జూడో క్రీడా ద్వారా బాలికలకు ఆత్మవిశ్వాసం పెరుగుతుందనీ, తెలిపి మనోధైర్యాన్ని నింపుతూ రానున్న రోజులలో క్రీడాకారులు జిల్లా స్థాయి నుండి జాతీయ, అంతర్జాతీయ స్థాయి వరకు క్రీడా ప్రతిభ చాటాలని, జూడో శిక్షణ శిబిరాలు ద్వారా క్రీడలతో ఉన్నత శిఖరాలకు వెళ్లే విధానంగా ఉపయోగ పడుతాయి అని తెలిపారు. ఈ క్రీడలలో శిక్షణ పొందుతున్న క్రీడాకారులు వారి ఆత్మస్థైర్యాన్ని కోల్పోకుండా జూడో శిక్షణ పొంది మరి ముందు ముందు జరిగే క్రీడలలో మెరుగైన క్రీడను ప్రదర్శించి ఉన్నత స్థానంలో ఉండే విధంగా ప్రయత్నించాలని తెలిపారు. క్రీడాకారులుగా ఉన్న మీకు ముఖ్యంగా శుభాశీస్సులు తెలుపుతూ ఈ రోజుల్లో కేవలం సెల్ఫోన్లకే పరిమితమైన యువత ఎంతోమంది ఉన్నరు. కానీ క్రీడలకు వచ్చినా క్రీడాకారులు, క్రీడల పట్ల వారికి ఉన్న ఆసక్తిని అభినందించారు. క్రీడలతో పాటు సరైన విద్యను అభ్యసించి వారి యొక్క జీవిత లక్ష్యాన్ని చేరుకునే విధంగా మానసిక ఒత్తుడులు లేకుండా క్రీడలు ఉపయోగపడతాయి అని వెల్లడించారు.

మనస్తైర్యాన్ని నింపే సరైన నిర్ణయాలు తీసుకునే విధంగా వ్యాయామ క్రీడలు ఉపయోగపడతాయని తెలిపారు. అనంతరం జూడో క్రీడలో జాతీయ స్థాయి పథకాలు సాధించిన క్రీడాకారులను ప్రోత్సహించడం కోసం శాలువాలతో, మెమోటో లతో కాష్ అవార్డులతో వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జూడో అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు దుపాకి సంతోష్ కుమార్, పొడల రామయ్య, కమలాకర్, కుమార్ సీనియర్ జూడో కోచ్ లు నాగరాజు, సి.యచ్. రాము, సాయి రామ్ యాదవ్, యన్. కుమార్, రాజు, లింగమూర్తి, తుమ్మల భాస్కర్, శ్యామ్, ధర్షిత్ నాయక్, క్రీడ అభిమానులు, క్రీడ పోషకులు తదితరులు పాల్గొన్నారు.




## "ట్రాఫిక్ రూల్స్ పాటిద్దాం.. క్షేమంగా గమ్యానికి చేరుదాం

**- ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ**

వరంగల్ ( వాయిస్ టుడే ) అక్టోబర్ 28: భారత ప్రభుత్వ యువజనల మరియు క్రీడా శాఖ ఆదేశాల మేర "దీవాలి విత్ భారత్" భారత్ తో నా దీపావళి అనే కార్యక్రమాన్ని యన్. వై. కే వరంగల్ మరియు ఏవివి జూనియర్ కాలేజ్ ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కొడిమాల శ్రీనివాసరావు సంయుక్త ఆధ్వర్యంలో ట్రాఫిక్ అవేర్నెస్ కార్యక్రమాన్ని సోమవారం నాడు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మట్టేవాడ ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ విచ్చేసి వాలంటీర్లకు ట్రాఫిక్ రూల్స్ మరియు విధివిధానాల గురించి హెల్మెట్ ,సీట్ బెల్టు ,డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు ఇతర రూల్స్ పై అవగాహన కలిగించి విద్యార్థులను సిబ్బందితో కలిసి ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. కార్యక్రమ ముఖ్య ఉద్దేశం ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కలిగి తమ మిత్రులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగించి వరంగల్లో ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్. వై. కే వరంగల్ కోఆర్డినేటర్ అన్వేష్ ,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కోడిమాల శ్రీనివాసరావు , ఎన్ వై కే సిబ్బంది దేవిలాల్ ,సురేష్, సీనియర్ వాలంటీర్లు ఫయాజ్ ,శివరాజ్ ,దేవి శ్రీ ప్రసాద్ ,సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం



వాయిస్ టుడే తొర్రూర్ అక్టోబర్ 29: ఉపాధ్యాయ ధర్మాగ్రహ దీక్షలో భాగంగా ఈరోజు తహ సిల్దార్లకు వినతి పత్రం అందజేయడం జరిగింది. నెల్లికుదురు మండలంలో గల తహసిల్దార్ కార్యాలయంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం చేపట్టిన ఉపాధ్యాయ ధర్మాగ్రహ దీక్ష కార్యక్రమంలో భాగంగా నెల్లికుదురు ఆర్.ఐ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. పెండింగ్ లో ఉన్నటువంటి డి.ఏలు పి.ఆర్సి, అన్ని రకాల పెండింగ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు ఈ సందర్భంగా వినతి పత్రంలో ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నెల్లికుదురు మండల అధ్యక్షులు కొండ సుధాకర్, చెన్నోజు కళ్యాణ్ మొదలగు వారు పాల్గొన్నారు.

## తొర్రూర్ డిఎస్పిగా కృష్ణ కిషోర్



వాయిస్ టుడే తొర్రూర్ అక్టోబర్ 29: తొర్రుర్ డిఎస్పీ గా బాధ్యతలు స్వీకరించి మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ IPSని మర్యాదపూర్వకంగా కలిసిన డిఎస్పీ టీ. కృష్ణ కిషోర్. గతంలో వరపర్తి డిఎస్పీ గా విధులు నిర్వహించడం జరిగింది.

## ఛాంబర్‌కు రాజకీయాలకు ఎటువంటి సంబంధం లేదు

### మచ్చ సురేష్ నూతన చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు..



వాయిస్ టుడే తొర్రూర్ అక్టోబర్ 28: చాంబర్ ఆఫ్ కామర్స్ అభ్యర్థులకు ఏ పార్టీ మద్దతు లేదు..ఎమ్మెల్యే ఆశీస్సులు మేము కూడా తీసుకున్నాము.. మచ్చ సురేష్ నూతన ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు.. ఈరోజు తోరూర్ పట్టణంలో జరిగిన చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికలకు ఏ రాజకీయ పార్టీకి సంబంధం లేదు కొంతమంది ఎమ్మెల్యే గారు మా ప్రత్యర్థులకు మద్దతు ఇచ్చారంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు.. మేము ఎన్నికల ముందు ఎమ్మెల్యే గారిని కలవడం జరిగింది రాజకీయాలకు అతీతంగా మంచి నాయకుల్ని ఎన్నుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. దానికనుకూలంగా ఈరోజు ఎన్నిక జరిగింది కొందరు కావాలనే ఎమ్మెల్యే గారిపై దృశ్ప్రచారం చేస్తున్నారు ఇది పద్ధతి కాదు.. దయచేసి ఈరోజు జరిగిన ఎన్నికకు ఎమ్మెల్యే గారికి ఎటువంటి సంబంధం లేదు అని తెలియజేశారు.



## ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

వరంగల్ ( వాయిస్ టుడే ) అక్టోబర్ 28 : జిల్లా కలెక్టరేట్ సమావేశ హాల్ లో సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి జెడ్పి సీఈవో రామ్ రెడ్డి ఎల్ డి ఎం రాజు గారు పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించడమైనది. ఈ ప్రజావాణి కార్యక్రమం లో మొత్తం దరఖాస్తులు 109 రాగా అందులో రెవెన్యూ 50 దరఖాస్తులు రాగా, జిల్లా శ్రీ శిశు సంక్షేమ శాఖకి 7 దరఖాస్తులు వచ్చాయి మిగతావి వివిధ శాఖలకు సంబంధించిన దరఖాస్తులు వచ్చాయని వాటిని పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ వెంటనే పరిష్కరించవలసిందిగా ఆదేశించినైనది.

ప్రజావాణి దరఖాస్తులు ఎక్కువ మొత్తంలో పెండింగ్లో ఉన్న అధికారులు స్పందించి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ డిసిఓ నీరజ, జిల్లా యూత్ వెల్ఫేర్ ఆఫీసర్ సత్యవాణి, బీసీ వెల్ఫేర్ అధికారి పుష్పలత, మెప్మా పీడీ రేణుక జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి సౌజన్య జిల్లా వైద్య శాఖ అధికారి వెంకటరమణ మరియు సంబంధిత జిల్లా అధికారులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## ఎల్ఐసి ఏజెంట్ల గేటు ధర్నా

మహబూబాబాద్ (అక్టోబర్ 28 వాయిస్ టుడే ప్రతినిధి): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎల్ ఐ సి కార్యాలయం ముందు ఎల్ ఐ సి ఏజెంట్లు ధర్నా చేపట్టారు. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (LIAFI) నాయకుల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో ధర్నా చేపట్టారు ఈ ధర్నా కార్యక్రమంలో లియాఫీ జిందాబాద్, పాత కమీషన్ విధానాన్ని అమలు చేయాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ బ్రాంచ్ అధ్యక్షులు రాంచందర్, డివిజన్ నాయకులు శ్రీనివాస్ లు మాట్లాడుతూ... నూతన ఎల్ ఐ సి పాలసీలపై జీఎస్టీ విధానాన్ని ఎత్తివేయాలని పాలసీదార్లకు బోనస్ పెంచాలని, పెంచిన ప్రీమియం రేట్లను తగ్గించాలని పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలకు జీవన ప్రమాణాలకు అనుగుణంగా ఏజెంట్ లకు కమీషన్ ను పెంచాలని డిమాండ్ చేశారు. ఎల్ఐసి యాజమాన్యం కుంటి సాకులు చెబుతూ ఏజెంట్ల పొట్ట కొట్టే ప్రయత్నం చేయొద్దన్నారు సంస్థకి మూల స్తంభం అయినటువంటి ఏజెంట్ల వ్యవస్థను నిర్వీర్యం చేయడం వల్ల ఎల్ఐసి భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది ఎల్ ఐ సీ ఏజెంట్లు పాల్గొన్నారు.



## ఎస్సీ వర్గీకరణ జిల్లా కన్వీనర్‌గా కడారి కుమార్...

వరంగల్ ( వాయిస్ టుడే ) అక్టోబర్ 28: ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ బండి అశోక్ అధ్యక్షతన హన్మకొండ చౌరస్తా లోని అమరావతి హోటల్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం నాడు సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ పోరాటం ముందుకు సాగాలని వర్గీకరణ పై తదితరులు ప్రసంగించారు తధానంతరము జిల్లా ఎస్సీ వర్గీకరణ కమిటీలను వేయడం జరిగినది. ఇట్టి కమిటీలో వరంగల్ జిల్లా కన్వీనర్ గా కరీమాబాద్ ప్రాంతానికిచెందిన కడారి కుమార్ ని జిల్లా కన్వీనర్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. కో కన్వీనర్లుగా సాధు నర్సింగరావు ఉసిల్ల దయాకర్ తమ యొక్క ఎన్నికను వమ్ము చేయకుండా కర్తవ్యానికి పనిచేస్తానని నా యొక్క ఎస్సీ ఉపకులాలకు న్యాయం చేస్తానని జై భీములు తెలియజేస్తున్నాను. తనకు ఈ పదవి రావడానికి సహకరించిన బండి అశోక్ కి దండు మోహన్‌కి సాకీ సంతోష్ కి ప్రొఫెసర్ ఎర్రగడ్డ స్వామి కి రౌతు రమేష్ కి ఈ సందర్భంగా కడారి కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.



## ఎల్ఐసి ఏజెంట్ల గేట్ ధర్నా...

వరంగల్ ( వాయిస్ టుడే ) అక్టోబర్ 28: ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ డెవలప్మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐఆర్డిఏఐ) విధానాలకు వ్యతిరేకంగా నగరంలోని ములుగు రోడ్డులో గల ఎల్ఐసి వరంగల్ డిస్ట్రిక్ట్ బ్రాంచ్-2 కార్యాలయం ముందు లియాఫీ-1964 యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం నాడు ఎల్ఐసి ఏజెంట్లు లంచ్ అవర్ గేట్ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో యూనియన్ డివిజన్ అధ్యక్షులు వై.వి కృష్ణారావు, నాయకులు పులి సుధాకర్ పాల్గొని తమ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ బ్రాంచి అధ్యక్షులు పబ్బ రాజా శ్రీనివాసరావు మాట్లాడుతూ పెంచిన ప్రీమియం రేట్లు తగ్గించాలని, ఏజెంట్లకు తగ్గించిన కమిషన్ పెంచాలని, క్లా బ్యాక్ నిర్ణయాన్ని తొలగించాలని, పెంచిన సమ్ ఎశ్యూర్డ్ ను తగ్గించాలని, సి కేవైసీ విధానాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏజెంట్లు డిమాండ్లను తెలుపుతూ పెద్ద ఎత్తున నినాదాలు నినాదాలు చేశారు. ఏజెంట్ల తమ డిమాండ్లను పరిష్కరించకుంటే నిరసనను ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి అశోక్, కోశాధికారి శ్రీనివాస్, ముఖ్య నాయకులు రాజీ రెడ్డి, రవీందర్ రావు, శ్రీనివాస చారి, సతీష్, సత్యనారాయణ, తిరుపతి, కుమారస్వామి, వెంకటేశ్వర్లు, బిక్షపతి, వీరస్వామి, తిరుపతి రెడ్డి, రవి బాబు, శ్రీకాంత్, రాజు, హరినాథ్,శ్రీనివాస్, శివ, ప్రభాకర్, శంకర్, మహిళా నాయకురాలు ప్రతిమ, సునీత, శ్రావణి, రజనీ, సరిత మరియు సుమారు వంద మంది ఏజెంట్లు పాల్గొన్నారు.

## ఈనెల 30న వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ కార్యాలయం ప్రారంభం

### - అతిధులకు ఆహ్వాన పత్రికలు అందజేసిన కమిటీ సభ్యులు

వరంగల్ ( వాయిస్ టుడే ) అక్టోబర్ 28: వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ (ప్రింట్ మీడియా )కార్యాలయం ఈ నెల 30న ప్రారంభించనున్నట్లు ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు ఐత ప్రవీణ్ కుమార్,అధ్యక్షులు మల్లెపాక కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం హన్మకొండలో స్థానిక శాసనసభ్యులు కేఆర్ నాగరాజు,టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, ఇండస్ట్రియల్ బోర్డు మాజీ డైరెక్టర్ ఈగ మల్లేశం, టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్,ప్రముఖ న్యాయవాది నిమ్మాని శేఖర్ రావు,మాజీ ఎమ్మెల్యేలు కొండేటి శ్రీధర్,వన్నాల శ్రీరాములు, బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు బీజేపీ గంట రవికుమార్, తదితరులను మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికల ను వారికీ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ జనరల్ సెక్రటరీ నాంపల్లి మల్లేశం, ఉపాధ్యక్షులు బుర్ర వెంకటరమణ, ట్రెజరరీ పిట్టల భాస్కర్, ముఖ్య సలహాదారు బిర్రు కరుణాకర్,ప్రచార సమన్వయకర్త పసునూరి మురళి,కార్యవర్గ సభ్యులు గడ్డం నాగరాజు, గడ్డం రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బిఎస్ఎఫ్ కానిస్టేబుల్ పై కేసు నమోదు

**డీఎస్పీ అని పేరు చెప్పి ల్యాండ్ సెటిల్మెంట్‌లు**

**పోలీసులకు భాధితుల ఫిర్యాదు**

హనుమకొండ జిల్లా, అక్టోబర్ 28 (వాయిస్ టుడే): తాను డిఎస్పీ అని చెప్పుకొని పోలీసు ఉన్నతాధికారుల పేర్లు చెప్పి ల్యాండ్ సెటిల్మెంట్లకు, మోసాలకు పాల్పడుతున్న బిఎస్ఎఫ్ కానిస్టేబుల్ పై మడికొండ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది. మడికొండ సి.ఐ పుల్యాల కిషన్ తెలిపిన వివరాల ప్రకారం మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన భూపతి హరీష్ కు మరియు అతని బాబాయ్ అయినటువంటి భూపతి సురేష్, రమేష్, శ్రీనివాస్ లకు గత కొంతకాలంగా ల్యాండ్ సమస్య ఉన్నందున కొన్ని రోజుల క్రితం ఇరువురు మడికొండ పోలీసును ఆశ్రయించగా సివిల్ తగదగా కారణంగా కోర్టును ఆశ్రయించమని సి.ఐ కిషన్ తెలుపగా భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం, నవాబుపేట గ్రామానికి చెందిన కొక్కుల పూర్ణచందర్ కొత్తపల్లి గ్రామానికి చెందిన భూపతి రమేష్, సురేష్, శ్రీనివాస్ లకు తాను డీఎస్పీ అని.. తనకు పోలీస్ ఉన్నతాధికారులు అందరు తెలుసునని, మీ ల్యాండ్ సమస్యను నేను సెట్ చేస్తా అని చెప్పి ఈనెల 22వ తేదీన భూపతి హరీష్ మరియు అతని మిత్రుడు మారినేని రోహిత్ ను బిఎస్ఎఫ్ కానిస్టేబుల్ (నకిలీ డిఎస్పీ) అయినా కొక్కుల పూర్ణచందర్ పోలీస్



యూనిఫాం వేసుకొని డీఎస్పీ గా పేరు చెప్పి, వారి ల్యాండ్ ఇష్యూ సెటిల్మెంట్ చేసుకోవాలని బెదిరించగా భూపతి హరీష్ వెంటనే మడికొండ సి.ఐ పుల్యాల కిషన్ పలు సెక్షన్ల కింద బిఎస్ఎఫ్ కానిస్టేబుల్ కొక్కుల పూర్ణచందర్ పై కేసు నమోదు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా మడికొండ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ఎవరైనా ఎంతటి వారైనా పోలీసుల పేరు గాని, పోలీసు ఉన్నతాధికారుల పేర్లు చెప్పి కానీ ల్యాండ్ సెటిల్మెంట్స్/ పంచాయతీలు గానీ, పోలీసులం అని నమ్మించి బాధితులను మోసం చేస్తే కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని తెలిపినారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
మంగళవారం, 29 అక్టోబరు 2024



## రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారికి అండగా నిలబడదాం

### ఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 28: పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతుతూ

పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా ఈ రోజు కొత్తగూడెం పట్టణంలోని ఐఎంఏ హాలు నందు కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసులు మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రక్తదానం చేయడానికి పోలీసు అధికారులు సిబ్బందితో పాటు స్థానిక ప్రజలు,యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ మెగా రక్తదాన శిబిరం ద్వారా 130 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగింది.ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అమరవీరులను ఎప్పటికీ మర్చిపోకుండా,నిత్యం గుర్తు చేసుకోవడానికి జిల్లాలో పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు.పోలీసులు చేపడుతున్న ఇట్టి కార్యక్రమాలకు జిల్లా ప్రజలు,యువత నుండి అనూహ్య స్పందన రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.ప్రతీ మూడు నెలలకు ఒకసారి ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం ద్వారా తాజాగా శరీరంలోకి కొత్త రక్తం ఉత్పత్తి అయ్యి ఆరోగ్యంగా ఉంటామని సూచించారు.రక్తదానం చేయడం ద్వారా రోడ్డు ప్రమాదాలకు గురై తీవ్ర రక్తస్రావంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి,గర్భిణీ స్త్రీలకు,తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వారి ప్రాణాలను నిలబెట్టడంలో మన వంతు బాధ్యత నిర్వహించొచ్చని అన్నారు.కావున ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడడటానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొనే రక్తదానం చేసిన పోలీసు అధికారులు సిబ్బంది స్థానికులకు పండ్లను,బిస్కెట్ ప్యాకెట్లను పంచారు.ఈ మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ తో పాటు సిఐలు,ఎస్ఐలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,కొత్తగూడెం 3టౌన్ సీఐ శివప్రసాద్, జూలూరుపాడు సీఐ ఇంద్రాసేనారెడ్డి,ఆర్ఐలు సుధాకర్, నరసింహారావు, కృష్ణారావు ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు: సిఐ

మందమర్రి అక్టోబర్ 29 (వాయిస్టుడే): రామగుండం పోలీస్ కమిషనర్ ఎన్.శ్రీనివాస్ మంచిర్యాల డిసిపి భాస్కర్ ఆదేశాల మేరకు బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు మందమర్రి సి.ఐ శశిధర్ రెడ్డి తెలిపారు. సోమవారం మందమర్రి సర్కిల్ పరిధిలో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే బ్లాక్ స్పాట్లను నేషనల్ హైవే అధికారులతో పాటు పరిశీలించారు. జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణ,వాహనాల వేగం తగ్గించడం కోసం అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్లు, సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని, రోడ్డు మధ్యలో లైటింగ్ వ్యవస్థ ఏర్పాటు గురించి ప్రమాదాల నివారణకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలను సంబంధిత అధికారులతో చర్చించడం జరిగింది. అదేవిధంగా జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న గ్రామాల ప్రజలు రోడ్డు నిర్దేశిత ప్రదేశాలను మాత్రమే దాటాలని ,రైతులు వారి యొక్క పశువులను రోడ్డుపైకి విడిచిపెట్టరాదని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణాపూర్ ఎస్.ఐ జి రాజశేఖర్, మందమర్రి ఎస్.ఐ రాజశేఖర్ నేషనల్ హైవే అధికారులు సునీల్, మహేష్ పాల్గొన్నారు.



## సిపిఎల్4 క్రికెట్ టోర్నమెంట్‌లో కోహడ క్రికెట్ జట్టు ఘన విజయం

వాయిస్ టుడే ప్రతినిధి(హుస్నాబాద్ నియోజకవర్గం) హుస్నాబాద్ నియోజకవర్గం చిగురుమామిడి మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి గార్ల సహకారంతో నిర్వహిస్తున్న సిపి ఎల్ 4 నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంటు ముగింపు కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు , అనంతరం సుందరగిరి కొహెడ జట్ల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్ జరిగింది , ఇందులో కొహెడ జట్టు విజయం సాధించింది , చివరి ఓవర్ వరకు విజయం కోసం పోరాడిన ఇరు జట్లను అభినంది%శీ%చిన సతీష్ కుమార్ బహుమతులను ప్రదానం చేసారు , ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు కొత్త వినిత-శ్రీనివాస్ రెడ్డి మరియు పిఏసీసీ ఎస్ ఛైర్మన్ జంగా వెంకట రమణారెడ్డి , పార్టీ మండల అద్యక్షులు మామిడి అంజయ్య , జిల్లా నాయకులు సాంబారీ కొమురయ్య , మరియు మాజీ ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు , టోర్నమెంట్ నిర్వాహకులు పెనుకుల తిరుపతి , లడ్డు , వెంకటేష్ పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల జాప్యం పట్ల ఎమ్మెల్యే తీవ్ర అసహనం

**పనులను ప్రారంభించని కాంట్రాక్టర్లను మళ్ళీ పనులు చేయకుండా చూడాలి**

**పనిచేయని సానిటర్ ఇన్స్పెక్టర్‌లను, జవాన్ లను విధుల నుంచి తొలగించాలి**

**షాపింగ్ కాంప్లెక్స్‌లు, హాస్పిటల్‌లలో మూత్ర విసర్జన శాలలు, పార్కింగ్ తప్పనిసరి**

**రానున్న వేసవి కాలం నాటికి నీటి ఎద్దడి లేకుండా చూడలి**

**నియోజకవర్గ అభివృద్ధిపై అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష**



హనుమకొండ, అక్టోబర్ 28 (వాయిస్ టుడే): నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనుల జాప్యం పట్ల పశ్చిమనియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమం పై సోమవారం కుడా కార్యాలయంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తనాజీ వాకాడే, అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ ల వారిగా జరుగుతున్న అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే అధికారులతో ఆరా తీసుకున్నారు. చాలా వరకు పనులు పూర్తి కావచ్చాయని అధికారులు తెలియజేశారు. టెండర్ లు వేసి ఇంకా పనులను ప్రారంభించని కాంట్రాక్టర్లకు నోటీసులు అందించి మళ్ళీ పనులు చేయకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. భద్రకాళీ బండు పనులు దాదాపు పూర్తి కావచ్చునని తెలిపారు. బొంది వాగు పనులు కూడా జరుగుతున్నాయని తెలిపారు. పబ్లిక్ గార్డెన్స్ ఆవరణలో నిర్మించిన శంకు చుట్టూ వాహనాలు నిలిపి ఉండటం వలన చూపరులకు ఇబ్బంది ఉందని.. తక్షణమే స్థానిక వాహనాల యజమానులకు నోటీసులు ఇవ్వాలని లేని పక్షంలో ట్రాఫిక్ పోలీసులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ముఖ్యంగా మహా నగరంలో ఉన్న మున్సిపల్ జవాన్ లు మరియు శానిటేషన్ ఇన్స్పెక్టర్ లు స్థానికంగా ఉండకుండా చాలా నిర్లక్ష్యం చేస్తున్నారు. వెంటనే పనిచేయని సానిటర్ ఇన్స్పెక్టర్ లను, జవాన్ లను విధుల నుంచి తొలగించాలని ఆదేశించారు. వార్డుల్లో పర్యటిస్తున్న క్రమంలో చాలా చోట్ల డ్రైన్ లు నిండి కనపడటం పట్ల సమావేశంలో ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. కాజిపేట మార్కెట్, బాలసముద్రం ఎల్ఐసి పక్కన మరియు పలు ప్రధాన కూడలీల వద్ద చిరు వ్యాపారాలు కేటాయించిన స్థలాలలో కాకుండా రోడ్డు మీద వచ్చి వ్యాపారాలు చేయడం పట్ల ఇటు ట్రాఫిక్ కు, అటు ప్రజా రవాణాకు చాలా ఇబ్బందులు వస్తున్నాయని సంబంధిత శాఖల అధికారులు పోలీసుల సహాయంతో కేటాయించిన స్థలంలోనే వ్యాపారాలు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. స్ట్రీట్ వెండర్ లను ఉపయోగించుకోకపోవడం చాలా దురదృష్టకరం అన్నారు. అందరికీ 15రోజుల నిర్ణత సమయం తెలియజేసి సమస్య పరిష్కరించాలని తెలిపారు.

కాజీపేట, సోమిడి, గోపాలపురం ప్రాంతాలలో చిన్నపాటి నీటి అసౌకర్యం ఉందని వెంటనే పరిష్కరించాలని, రానున్న వేసవి కాలం నాటికి నగరంలో ఎక్కడ కూడ నీటి ఎద్దడి లేకుండా చూడలని, లేకేజీలు లేకుండా చూడాలని చిన్న చిన్న పనులను వేంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఉధృతంగా వ్యాప్తి చెందుతున్న కోతుల బెడద వలన ప్రజలు ఇబ్బంది పడుతున్నారని కోతుల సంతతికి నివారణ చర్యలు చేపడుతూనే పట్టుకున్న కోతులను పరిసర ప్రాంతాల్లో కాకుండా సుదూర అడవి ప్రాంతాల్లో వదిలేలా చూడాలని కోరారు. కుక్కల బెడద వలన కూడా చాలా వరకు సమస్యలు తలెత్తున్న కారణంగా కుక్కలకు ప్రత్యక్షంగా కానీ పరోక్షంగా కానీ టీకాలు ఇవ్వాలని, పట్టిన వాటిని పక్క కాలనీల్లో వదిలివేయడం వలన ఇబ్బందులు పెరుగుతున్నాయని అన్నారు. రెడ్ క్రాస్ వారిని సంప్రదించి వాటి నివారణ పై మరింత అధ్యయనం చేయాలని తెలిపారు. నగరంలో ఇప్పటికే ఉన్న మరియు నూతనంగా నిర్మాణాలు చేపడుతున్న షాపింగ్ కాంప్లెక్స్ లు, హాస్పిటల్ లలో మూత్ర విసర్జన శాలలు మరియు పార్కింగ్ తప్పనిసరిగా ఉండేలా అధికారులు ఆదేశాలు జారీచేయాలన్నారు. పార్కింగ్ ఇవ్వకుండా సెల్లార్ లలో వారి వ్యాపారలు కొనసాగిస్తూ పార్కింగ్ రోడ్డుపై వదిలేస్తున్నారని ఎమ్మెల్యే నాయిని తెలిపారు. కాళోజి కళాక్షేత్ర నామకరణ బోర్డులలో తెలుగు, ఇంగ్లీష్ లలో ఉన్నప్పటికి ఉర్దూ బోర్డు కూడా ఉండాలని ఆదేశించారు. శరవేంగంగా పరిణితి చెందుతున్న నేపథ్యంలో నగరంలోని పలు జంక్షన్ లలో ట్రాఫిక్ సిస్టం ఏర్పాటు చేయాలని.. గోకుల్ జంక్షన్, పెగడపల్లి డబ్బాల ప్రాంతాలలో జంక్షన్ వెడల్పు కార్యక్రమం మున్సిపల్ అధికారులు, పోలీస్ శాఖ అధికారులు కలిసి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పోలీస్, ట్రాఫిక్, ఇరిగేషన్, రోడ్లు భవనలు,విద్యుత్తు శాఖ,స్మార్ట్ సిటీ, మున్సిపల్ శాఖ,కుడా అధికారులు, దేవదాయ శాఖ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ టెన్నిస్ పోటీలకు "వి వి ఎస్" ఎన్నిక



భద్రాచలం, అక్టోబర్ 28 (వాయిస్ టు డే ) భద్రాచలం కు చెందిన వెటరన్ టెన్నిస్ క్రీడాకారుడు వి వి ఎస్ సత్యనారాయణ అంతర్జాతీయ టెన్నిస్ పోటీలకు ఎంపికయ్యారు. ఎల్ఐసి డెవలప్మెంట్ అధికారి గా భద్రాచలం ఏజెన్సీ లో వీవీఎస్ సత్యనారాయణ అందరికీ సుపరిచితులు. ఆయన మంచి టెన్నిస్ క్రీడాకారుడు గా కూడా గుర్తింపు పొందారు. గతం లో పలు రాష్ట్ర, జాతీయ స్థాయి లో టెన్నిస్ పోటీల్లో పాల్గొని విజేత గా నిలిచారు. తాజా గా ఇండియన్ టెన్నిస్ ఫెడరేషన్ (ITF) వీవీఎస్ టెన్నిస్ రికార్డు కు గుర్తింపు గా అంతర్జాతీయ టెన్నిస్ పోటీలకు ఎంపిక చేసినట్లు వివిఎస్ తెలిపారు. ఇండియా తరపున వెటరన్ 65 ం టెన్నిస్ విభాగం లో వీవీఎస్ డబుల్స్ ఆడనున్నారు. పాన్ పసిఫిక్ వరల్డ్ మాస్టర్స్ టెన్నిస్ టోర్నమెంట్ లో ఆయన ఇండియా తరపున మరో క్రీడాకారుడి భాగస్వామ్యం తో డబుల్స్ ఆడనున్నారు. ప్రపంచ వ్యాప్తం గా 70 కి పైగా దేశాలు పాల్గొనే ఈ టోర్నమెంట్ నవంబర్ 1 నుండి 8 వరకు ఆస్ట్రేలియా లోని గోల్డ్ కోస్ట్ లో జరగనున్నది. మారుమూల ఏజెన్సీ ప్రాంతం నుండి 65 ం వయస్సు లో వీవీఎస్ అంతర్జాతీయ టెన్నిస్ టోర్నమెంట్ కు ఎంపిక కావడం భద్రాచలం కే ఎంతో గర్వకారణమని పలువురు ఆయన ను అభినందించారు. స్థానిక ప్రముఖులు, ఎల్ఐసి ఎజెంట్స్, క్రీడాకారులు వీవీఎస్ ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## కొత్తగూడెం ఏరియాలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్28: సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాలలో విజిలెన్స్ వారోత్సవాలను ఈరోజు నుంచి నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా కొత్తగూడెం ఏరియాలోని జిఎం కార్యాలయంలో సోమవారం న విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ముఖ్యఅతిథిగా హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ, సంస్థలో పారదర్శకత, జవాబుదారీతనం మరియు సత్ప్రవర్తన పెంపొందించుట అనే లక్ష్యంతో సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా నిర్వహించబడుతున్న విజిలెన్స్ అవగాహన వారోత్సవాలలో భాగంగా మన సింగరేణి సంస్థలు అక్టోబర్ 28 నుంచి నవంబర్ 02 వరకు ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని జిఎం తెలియజేయడం జరిగింది. అలాగే సింగరేణి ఉద్యోగులందరూ నీతి నిజాయితీ నిబద్ధతతో పనిచేయాలని అన్నారు సింగరేణిలో ప్రతి ఒక్కరూ వారికి కేటాయించిన పనులను ఖచ్చితమైన నిబద్ధతతో ఎటువంటి లాలూచీ పడకుండా, అవినీతికి పాల్పడకుండా పనిచేయాలని అన్నారు అలాగే ఆఫీసులలో పని చేయువారు వారి వద్దకు వచ్చిన ఫైళ్లను ఆలస్యం చేయకుండా త్వరితగతి చేయాలని అదే చేస్తూ కొత్తగూడెం ఏరియాని అవినీతి రహిత ఏరియాగా తీర్చిదిద్దాలని అందుకు అందరూ తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ప్రతి సంస్థకు ఉత్పత్తి, లాభాలు, భద్రత, సంక్షేమంతో పాటు సంస్థలో ఎటువంటి అవినీతికి తావు లేకుండా పారదర్శికంగా అవినీతి రహితముగా విధులు నిర్వహించడం అత్యంత ముఖ్యమైన అంశమని అందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు."సమగ్రత సంస్కృతి - దేశ పురోభివృద్ధి" అనునది ఈ సంవత్సరం విజిలెన్స్ అవగాహన వారోత్సవాల నినాదం అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిఎం తో పాటు ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ వి.మల్లికార్జునరావు, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్, ఎస్ఓటు జిఎం జీవి కోటిరెడ్డి, ఎజిఎం(సివిల్) సిహెచ్. రామకృష్ణ, ఎజిఎం (ఫైనాన్స్) కే. హన సుమలత, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, శాఖాధిపతులు అధికారులు ఎస్ సదానందం, టి. సత్యనారాయణ, బి.మాధవ్, మదన్మోహన్, ఎం శ్రావణ్ కుమార్ జిఎం కార్యాలయ సిబ్బంది, యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా గౌడ కులస్తులు ఐక్యంగా ఉద్యమించాలి

## కారేపల్లి మండల సభలో మోకుదెబ్బ రాష్ట్ర నాయకుల పిలుపు




ఖమ్మం జిల్లా అక్టోబర్ 28 వాయిస్ టుడే : ఖమ్మం జిల్లా కారేపెల్లి మండల కేంద్రంలోని పెద్దమ్మ గడ్డ గౌడ కాలనీ నుండి బస్ స్టాండ్ మీదుగా పాపన్న విగ్రహం వరకు ర్యాలీ అట పాటలతో నిర్వహించి పాపన్న గౌడ్ విగ్రహానికి పూల మాలలు వేసి గౌడ అమరులకు నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం జరిగిన సభకు తాళ్లూరి చంద్రయ్య గౌడ్ మరియు కోయిల శ్రీను గౌడ్ అధ్యక్షతన గంగమ్మ గుడి ఫంక్షన్ హాల్ నందు గౌడజన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ మండల సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ అమరగాని వెంకన్న గౌడ్, మోకుదెబ్బ రాష్ట్ర నాయకులు, ఓ యూ జేఏసీ రాష్ట్ర నాయకులు ముంజల రాజేందర్ గౌడ్,జిల్లా అధ్యక్షులు బండి నాగేశ్వర్రావు గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మరికంటి వెంకట్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి తోడుపునూరి దానయ్య గౌడ్, బహుజన టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సుంకర శ్రీను, బహుజన పొలిటికల్ సెంటర్ రాష్ట్ర నాయకులు పొడకంటి రాంబాబు, బహుజన మహిళా సమాఖ్య రాష్ట్ర నాయకురాలు పి. ధనలక్ష్మి, ముదిరాజ్ హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు లింగాన బోయిన లక్ష్మణ్, మాల గుత్పదెబ్బ రాష్ట్ర నాయకులు దార వెంకయ్య పాల్గొన్నారు. అనంతరం జరిగిన సభలో పైనాయకులు మాట్లాడుతూ :- సర్ధార్ పాపన్న గౌడ్ చూపిన పోరాట మార్గంలో గౌడ కులస్తులు ఐక్యంగా పోరాడి హక్కుల సాధనతో పాటు కల్లు గీత వృత్తి రక్షణ కోసం ఉద్యమిస్తూ రాజ్యాధికారం సాధించుకోవాలని పిలుపునిచ్చారు. కల్లుగీత వృత్తిని పరిశ్రమగా గుర్తించి గీత కార్పోరేషన్ కు పాలక వర్గాన్ని ఏర్పాటు చేసి 5 వేల కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని ఎలాంటి షరతులు లేకుండా కల్లుగీత కార్మికులకు సబ్సిడిపై రుణాలు ఇవ్వాలని, ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న కల్లుగీత కార్మికులను ఎస్.టి లుగా గుర్తించి వారి లైసెన్స్ లను రెన్యువల్ చేయాలని జి.వో. ఉన్నప్పటికీ చేయకపోవటాన్ని ఖండిస్తున్నాం తక్షణమే రెన్యువల్ చేయాలని డిమాండ్ చేసారు. 560 జి.వో.ను అమలుపరుస్తూ ప్రతి సొసైటీకి 5 ఎకరాల భూమిని పంపిణీ చేయాలని. గ్రామాలలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్టు షాపులను నిషేదించాలని. గీత కార్మిక ప్రమాద భీమాను బేషరతుగా రైతు భీమాలాగా పది లక్షల రూపాయలకు పెంచి ఇవ్వాలని ఆయా పార్టీలో పనిచేస్తున్న గౌడ కులస్తులందరూ పార్టీలకు అతీతంగా జాతి కోసం పనిచేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం పట్టణ అధ్యక్షులు కందాల వీరేందర్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి పంది శ్రీనివాస్ గౌడ్, చింతకాని మండల అధ్యక్షులు బండి ఉపేందర్ గౌడ్, లింగనబోయిన లక్ష్మణ్, ధారా వెంకయ్య, తాళ్ల శ్రీను గౌడ్, గడ్డమీది రామారావు గౌడ్, రమేష్ గౌడ్, పాసిని నాగేశ్వరరావు గౌడ్, తాళ్లూరు చంద్రకళ, పానుగంటి లక్ష్మి, పొలగాని శ్రీనివాస్ రావు, చీమలదారి సత్య గౌడ్, మామిళ్ళ శ్రీనివాస్ గౌడ్, కాశగాని రామారావు గౌడ్, పబ్బుల శేషయ్య గౌడ్, పాణిగంటి సత్తి గౌడ్, జలగం వెంకన్న గౌడ్, తాళ్లూరి కోటయ్య గౌడ్, కాశ గాని ఉపేంద్ర గౌడ్, గాదే సుబ్బయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.అనంతరం కారేపల్లి మండల మోకుదెబ్బ నూతన కార్యవర్గాన్ని, మహిళా మండల కార్యవర్గాన్ని రాష్ట్ర, జిల్లా నాయకుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# పెట్టుబడి దారి ఇజం పతనం కాయం

**భవిష్యత్ కమ్యూనిస్టులదే....**

**శ్రీలంక స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తాం....**

**సిపిఎం పార్టీ సూర్యాపేట జిల్లా మహాసభల ఆహ్వాన సంఘం సన్నహాక సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి**



సూర్యాపేట: పెట్టుబడిదారీ ఇజం పతనం ఖాయమని, రానున్న కాలం కమ్యూనిస్టుల దేనని సిపిఐ(ఎం ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డిపిలుపునిచ్చారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ఎన్ గార్డెన్ లో జరిగిన సిపిఎం పార్టీ జిల్లా మహాసభల ఆహ్వాన సంఘం సన్నహాగా సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు దేశవ్యాప్తంగా అన్ని రకాల నిత్యవసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలను అరికట్టేందుకు చర్యలు చేపట్టడంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం గోరంగా వైఫైల్యం చెందిందని విమర్శించారు. పెరిగిన ధరలతోపేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ధరల భారం ప్రజలపై పడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రభుత్వ ఆహార సంస్థలో మొలుగుతున్న బియ్యం, గోధుమలు తదితర వస్తువులను పేదలకు ఉచితంగా పంపిణీ చేయాలన్నారు. బ్లాక్ మార్కెట్ లో నిలువ ఉంచిన నిత్యవసర వస్తువులను వెలికి తీసి పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా పేరుతోపేద, మధ్యతరగతి కలగకుండా చూడాలన్నారు. మూసి కాలువపై నివాసముంటున్న పేదలకు ప్రత్యామ్నాయం ఏర్పాటు చేసి వారికి ఇల్లు నిర్మించిన తర్వాత పేదల ఇండ్లను కూల్చివేయాలని సూచించారు. రైతు బంధు, రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాలను పక్కకు పెట్టి ప్రజా ప్రయోజనాలు, అభివృద్ధిపై దృష్టిసారించాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ(ఎం ) నిరంతరం కష్టజీవుల హక్కుల కోసం పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. సిపిఐ (ఎం ) పార్టీ గ్రామస్థాయి నుండి, ఆల్ ఇండియా స్థాయి వరకు మహాసభలు నిర్వహిస్తున్నామని ఈ మహాసభల సందర్భంగా లోపాలను సవరించుకొని భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకొని పార్టీ విస్తరణ పై దృష్టిపెడుతున్నామన్నారు. ఈ మహాసభల విజయవంతం కై ప్రజలందరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు. సిపిఐ(ఎం ) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి ,సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సి పి ఐ (ఎం ) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, పారేపల్లి శేఖర్ రావు, మట్టిపల్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, నాగారపు పాండు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శి లు తదితరులు పాల్గొన్నారు.



## రైతులను మోసం చేస్తే ప్రభుత్వాన్ని నిలదీయక తప్పదు

**- రుణమాఫీ, రైతు భరోసా విషయంలో స్పష్టత ఇవ్వండి**

**- సాగుదారులకు భూములపై హక్కులు కల్పించాలి**

**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

**- రైతు సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా**

భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలుచేయకుంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయగా తప్పదని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ఏఐకేఎస్ అనుబంధ తెలంగాణ రాష్ట్ర రైతుసంఘ ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథం, అధ్యక్షులు చంద్ర నరేంద్ర కుమార్ అన్నారు. రైతాంగా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐకేఎస్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట బైఠాయించి ధర్నా నిర్వహించిన అనంతరం డిమాండ్ల వినతి పత్రాన్ని అధికారులకు అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రెండు లక్షలలోపు పంట రుణాలను మాఫీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఏడాదికావస్తున్న మాఫీకి పూనుకోలేదని, కంటి తుడుపుగా లక్ష లోపు రుణాలను అనేక నిబంధనలు విధించి పూర్తి స్థాయిలో అమలు చేయలేదన్నారు. ఇప్పటి వరకు ఖరీఫ్, రబీ సీజన్లకు సంబందించిన రైతు భరోసా జమ చేయకుండా కాలాయాపన చేస్తూ పరోక్షంగా రైతులను అప్పుల ఊబిలోకి నెట్టివేస్తోందన్నారు. తక్షణమే రైతు భరోసా జమ చేయకుంటే పెద్దఎత్తున ఆందోళను చేపడతామని హెచ్చరించారు. ధరణి పోర్టలపై అనేక ఆరోపణలు చేసి రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన ప్రభుత్వం అందుకు తగిన విధంగా కొత్త రెవిన్యూ చట్టం తీసుకురావడంలో తీవ్ర జాప్యం చేస్తుండటంతో సాగుదారులు అన్యాయానికి గురవుతున్నారన్నారు. పెండింగులో ఉన్న భూములకు అటవీ హక్కుల చట్టం ప్రకారం పోడు పట్టాలు, అంబాసత్రం భూములు సాగుచేసుకుంటున్న పేద రైతులకు పట్టాలు జారీ చేయడంతోపాటు రుణాలు రద్దు చేసి కొత్తరుణాలు అందించాలని డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని, కల్తీ విత్తనాలు విక్రయించిన అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులు పండించిన పంటలను ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు సలిగంటి శ్రీనివాస్, చంద్రగిరి శ్రీనివాసరావు, కొమరి హన్మంతరావు, గుగులోత్ రాంచందర్, నరజాతి రమేష్, యాస రోశయ్య, ఇమ్మానియల్, ఏ సీతారామిరెడ్డి, బండి నాగేశ్వర్ రావు, ఇట్టి వెంకట్రావు, శనిగరపు శ్రీను, గిరి, ఇరుకులపాటి సుధాకర్, విజయ్ మోహన్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## తాగిన మైకంలో ఉరి



ముదిగొండ మండలం అక్టోబర్ 28 వాయిస్ టుడే: వెంకటాపురం గ్రామానికి చెందిన దూదిపాళ్ళ మహేష్ తండ్రి శ్రీను, మంగలి షాప్ అనునతడు గత కొంతకాలంగా మద్యానికి బానిసయి మతిస్థిమితం కోల్పోయి తిరుగుతూ ఉన్నాడు. ఈక్రమంలో ఆదివారం రాత్రి మహేష్ బాగా తాగి తన తల్లితో గొడవపడగా ఆమె భయంతో వేరే ఇంట్లో నిద్ర పోయింది, మహేష్ ఒక్కడే ఇంట్లో పడుకున్నాడు.. సోమవారం ఉదయం 6 గం..లకు మహేష్ తల్లి అయిన దూదిపాళ్ళ లక్ష్మి వెళ్లి చూడగా తలుపు గడియపెట్టి ఉండగా, చుట్టుపక్కల వారిని పిలిచి తలుపులు పగులగొట్టి లోనికి వెళ్లి చూడగా మహేష్ తన ఇంట్లో పైపులకు ఉరివేసుకుని చనిపోయాడని మృతుడు బావ అయిన మాధవరపు నరేష్ ఇచ్చిన పిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు ముదిగొండ పోలీసులు తెలిపారు.



## గ్రంధాలయాల విస్తరణకు కృషి

**జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ వంగవీటి రామారావు**

సూర్యాపేట, అక్టోబర్ 28: జిల్లా గ్రంధాలయాల విస్తరణకు తన వంతు కృషి చేస్తానని జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ వంగవీటి రామారావు పేర్కొన్నారు. ఇటీవల ఛైర్మన్ గా భాద్యతలు చేపట్టిన ఆయన సోమవారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని గ్రంధాలయాలకు అవసరమైన అన్నీ వసతులు సమకూర్చి గ్రంధాలయాల అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# తెలంగాణలో కక్షపూరిత పరిపాలన సాగుతుంది!

**మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు**



(భద్రాచలం, అక్టోబర్ 28 (వాయిస్ టు డే ) ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు వదిలి వేసి విదేశీ పర్యటనలో మంత్రులు.. కుటుంబ సభ్యులు దావత్ చేసుకుంటే రేవ పార్టీగా చిత్రీకరించడం హాస్యాస్పదం. బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తల గొంతు నొక్కితే అంత అంతకు ముందుకు పోతాం. సోమవారం విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు మాట్లాడారు. తెలంగాణలో కక్షపూరిత పరిపాలన కొనసాగుతుందని విమర్శించారు. రాష్ట్రంలో ప్రజా పాలన గాలికి వదిలేసి విదేశీ పర్యటన ల ద్వారా ప్రజల సొమ్మును ఆగం చేస్తున్నారని రేగా ఆరోపించారు. కచ్చితంగా తెలంగాణలో ఉప ఎన్నిక లు వస్తాయని ఆయన పేర్కొన్నారు. ప్రజలు ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు.

అమలు గాని హామీలతో ఆరు గ్యారెంటీలతో ప్రజల్ని మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కాలం వెలదీస్తున్న తప్ప హామీలు అమలు కావడం లేదని అన్నారు. రాష్ట్రంలో ఏ వర్గం అయినా ప్రశాంతంగా ఉందా అని ప్రశ్నించారు విద్యార్థులకు ఉద్యోగస్తులు ఆఖరికి పోలీస్ ఉద్యోగస్తులు కూడా రోడ్లు ఎక్కి ధర్నాలు చేస్తున్నారంటే ప్రజా పాలన ఏవిధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు అని అన్నారు.. భవిష్యత్తు టిఆర్ఎస్ దేనిని కార్యకర్తలు ఎవర ఆధార్ పడకుండా ముందుకు సాగాలని పాలక ప్రభుత్వాలు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తల గొంతు నొక్కాలని ప్రయత్నిస్తే అంతకంతకు ముందుకు పోతామని రేగ కాంతారావు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు మానే రామకృష్ణ, సోయం రాజారావు, శ్రీనివాసరాజు, ఆకోజు సునీల్ కుమార్ పాల్గొన్నారు.



## సింగరేణిలో 'విజిలెన్స్ అవగాహనా వారోత్సవాలు'

సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ సింగరేణి సంస్థ ఛైర్మన్ & డైరక్టర్ ఎన్.బలరామ్, ఆదేశాల మేరకు ఈ నెల సోమవారం నుండి 03.11.2024 వరకు సింగరేణి కంపెనీ వ్యాప్తంగా అన్ని ఏరియాల గనులు, డిపార్ట్మెంట్లు, సింగరేణి సూపర్ బజార్ లు సింగరేణి విధ్యా సంస్థలలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు నిర్వహించటం జరుగుతుంది. అందులో భాగంగా సోమవారం సింగరేణి ప్రధాన కార్యాలయములో జిఎం(ఈ&ఎం) విజిలెన్స్ కే.ప్రసాద రావు అధ్యక్షతన జరిగిన విజిలెన్స్ అవగాహన వారోత్సవాల కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిఎం(ఐఏ) జి.వేంకట రమణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "సమగ్రత సంస్కృతి–దేశ పురోభి వృద్ధి అనే నివాదం ఈ సంవత్సరపు విజిలెన్స్ అవగాహన వారోత్సవాల ముఖ్యోద్దేశమని, ఈ సంవత్సరం విజిలెన్స్ అవగాహనా వారోత్సవాల ప్రారంభానికి ముందు నుండే అనగా 16.08.2024 నుండి 15.11.2024 వరకు ముందస్తు కార్యక్రమాల నిర్వహించుకుంటున్నామని, అందులో భాగముగా ఉద్యోగుల సామర్థ్య పెంపుదలకు, సర్క్యులర్ నవీనకరణకు, నైతిక విలువలపై శిక్షణలు ఇచ్చుటకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. మనం మన చేసే ప్రతీ పనిలో నీతి నిజాయితీ, పారదర్శకత అవసరం అని దాని ద్వారా మన సంస్థకు, దాని ద్వారా రాష్ట్రానికి దేశం కూడా అభివృద్ది చెందుతుని అని అన్నారు. విజిలెన్స్ విభాగం కూడా సింగరేణి సంస్థలో అంతర్భాగమని, ఇది సంస్థలో శ్రేష్టతని తీసుకురావటానికి కృషి చేస్తుంది అని తెలిపారు. సంస్థ లో నిబద్దతతో పని చేయటం ద్వారా సంస్థ అధిక లాభాలను పొంది దానిలో ఉద్యోగులు కూడా భాగస్వామ్యులు అవుతారు.

మన సంస్థలోని ఉద్యోగులందరూ నిబంధనల మేరకు పనిచేస్తూ తమ విధులను నిజాయితీగా నిర్వర్తిస్తూ సంస్థలోని ఉద్యోగులు తమ చుట్టు ప్రక్కల జరిగే అవినీతి అక్రమాలపై ఉదాసీన వైఖరి చూపకుండా, సంబంధిత ఉన్నతాధికారులకు ధృష్టికి తీసుకొచ్చి అట్టి వాటిని ప్రారంభదశలోనే అరికట్టే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ సందర్భముగా సంస్థ ఛైర్మన్ & డైరక్టర్ ఎన్.బలరామ్, ఖచ్చితమైన సమాచారం ఇచ్చిన వారికి పది వేల రూపాయల నజరాన ను కూడా ప్రకటించిన సంగతి గుర్తు చేశారు. అవినీతి వలన జరిగే దుష్ప్రభావాల గురించి పౌరులకు అవగాహన కల్పించాలని దీని ద్వారా మన సమాజం మెరుగుపడి ఉత్తమ ఫలితాలు వస్తాయని ఇదే ఈ విజిలెన్స్ అవగాహన వారోత్సవాల ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఈ వారం రోజులే కాకుండా జీవితాంతం అవినీతి రహితం గా ఉండాలని, ఈ అవగాహన కార్యక్రమాల ద్వారా సంస్థలోని ఉద్యోగులందరూ వ్యక్తిగతంగా ప్రతి ఒక్కరు చైతన్యవంతులై అవినీతిని నిర్మూలించాటానికి తమవంతు సహాయ సహకారాన్ని అందించాలని కోరారు. అనంతరం అడిషనల్ మేనేజర్ విజిలెన్స్ షాకీర్ మొహినుద్దీన్ విజిలెన్స్ ప్రతిజ్ఞ ను ఉద్యోగులతో చేయించారు. ఈ కార్యక్రమములో జిఎం(ఐఏ) జి.వేంకట రమణ, జిఎం విజిలెన్స్ (ఈ&ఎం) కే.ప్రసాద రావు, గుర్తింపు సంఘం బ్రాంచ్ ఎస్వి రమణ మూర్తి, సెక్రటరీ సిఎంఓఏఐ అధ్యక్షుడు ఎం.విజయ భాస్కర్ రెడ్డి , కార్పోరేట్ లోని వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు, విజిలెన్స్ ఆఫీసర్లు, అధికారులు, ఉద్యోగులు పాల్గొని ప్రతిజ్ఞ చేశారు.



## శ్రీనన్న పుట్టిన రోజు సందర్భంగా రక్తదానం చేసిన లడ్డా

ముదిగొండ మండలం అక్టోబర్ 28 వాయిస్ టుడే : తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి తన పుట్టిన రోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చే మిత్రులు, శ్రేయోభిలాషులు, అభిమానులు, నాయకులు, కార్యకర్తలందరూ బొకేలు, శాలువాలు లేకుండానే రావాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. కరచాలనం ముద్దు అని పేర్కొన్నారు. బొకేలు, శాలువాలు, మెమోంటోలు, కేక్ లకు అయ్యే ఖర్చులను సమాజ, సామాజిక కార్యక్రమాలకు వినియోగించాలని కోరారు. అనవసరమైన ఖర్చులను తగ్గించాలన్నారు. అలాగే ఆయా ప్రాంతాల్లోనూ హంగు ఆర్భాట కార్యక్రమాలను తగ్గించుకుని పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు,పేద ప్రజలకు వస్త్రాలు పంపిణీ చేయాలని, మెడికల్ క్యాంపులు, రక్తదాన, అన్నదాన కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఆ పిలుపులో భాగంగా పొంగులేటి సూచన మేరకు ముదిగొండ మండలానికి చెందిన మాదాల యుగంధర్ యాదవ్ (లడ్డా) స్వామి తనదైన శైలిలో పొంగులేటి పై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు..కాగా ముదిగొండ మండలం నుంచి పొంగులేటి అభిమాన నాయకుడిగా రక్తదానం చేసిన వ్యక్తి లడ్డా స్వామి మాత్రమే పొంగులేటి క్యాంప్ ఆఫీస్ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన మెగా రక్త దాన శిబిరంలో పాల్గొని అయ్యప్ప మాలలో ఉండి కూడా రక్తదానం చేసి శ్రీనన్న పై తనకి ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు యుగంధర్.

## రూ. 100 చెల్లింపుతో తెలుగుదేశం సభ్యత్వం పొందండి

**టిడిపి నేత కొడాలి శ్రీనివాసన్ పిలుపు**



భద్రాచలం, అక్టోబర్ 28 (వాయిస్ టు డే ) రూ. 100 చెల్లించి తెలుగుదేశం కుటుంబం లో సభ్యులు గా చేరండి అంటూ తెలుగుదేశం నాయకులు కొడాలి శ్రీనివాసన్ పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ అభిమానులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ 2024 –2026 కు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం పొందాల్సిందిగా ఆయన కోరారు. ఈ అవకాశాన్ని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, అభిమానులు ఉపయోగించుకోవాల్సిందిగా కొడాలి విజ్ఞప్తి చేశారు. వంద రూపాయలు చెల్లించి ఆన్లైన్ ద్వారా తమ సభ్యత్వాన్ని నమోదు చేసుకోవలసిందిగా సూచించారు. పాత సభ్యులు తమ సభ్యత్వాన్ని రెన్యువల్ చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. కొత్తగా చేరే వారు తమ సభ్యత్వాన్ని నమోదు చేసుకోవాల్సిందిగా పేర్కొన్నారు. ఈ యొక్క సభ్యత నమోదు కు ఓటర్ ఐడి, ఫోటో అవసరముంటుందని కొడాలి తెలిపారు.

## బాణసంచా దుకాణదారులు నిబంధనలు పాటించాలి: సిఐ శశిధర్ రెడ్డి



మందమర్రి అక్టోబర్ 28 (వాయిస్ టుడే): అనధికారికంగా బాణసంచా విక్రయించిన,నిల్వ ఉంచిన చర్యలు తప్పవని మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి హెచ్చరించారు. బాణసంచా విక్రయ లైసెన్స్ కలిగిన వారు మాత్రమే బాణసంచా విక్రయించాలన్నారు. ఈ మేరకు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. మందమర్రి సర్కిల్ పరిధిలో బాణాసంచా దుకాణదారులు తప్పనిసరిగా సంబంధిత శాఖల అనుమతులు తీసుకోవాలని తెలిపారు. చట్ట వ్యతిరేకంగా ఎవరైనా అనుమతి లేకుండా బాణసంచా ఇళ్లలో, షాపులలో, జన సముదాయాల మధ్య, గోదాములలో నిల్వ ఉంచిన, లైసెన్స్ లేకుండా అనధికార విక్రయాలు జరిపిన చర్యలు తప్పవని అన్నారు. బాణాసంచా విక్రయించే దుకాణాదారుడు పోలీసుల సూచనలు నియమనిబంధనలు పాటించకపోయినా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లైసెన్స్ కలిగిన వారు బాణసంచా ఉన్న ప్రదేశాలలో ఫైర్ సేఫ్టీ కచ్చితంగా పాటించాలని చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఘనం గా పొంగులేటి శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు వేడుకలు



భద్రాచలం, అక్టోబర్ 28 ( వాయిస్ టు డే ) భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనం గా నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ మండల నాయకులు రత్నం రమాకాంత్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిపినట్లు ఒక ప్రకటన లో తెలిపారు. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దివ్య ఆశీస్సులతో మంత్రి పొంగులేటి నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని కాంగ్రెస్ కార్యకర్తలు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దివ్యాంగులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు బొంబోతుల రాజీవ్, కొండిశెట్టి కృష్ణమూర్తి, అరికెల తిరుపతిరావు, చింతాడి చిట్టిబాబు, రత్నం రజనీకాంత్, చేగొండి శ్రీనివాస్, ఓగ్గె రమణ, కాపుల శ్రీను, గురిజాల గోపి, జమిర్ యూత్ నాయకులు గాడి విజయ్, ఆకుల వెంకట్, పుల్లగిరి నాగేంద్ర, గాడి రాజేష్, ఆకుల రామకృష్ణ, రౌతుల శ్రీరామ్, సాయి నాయక్, సాయి తేజ, ప్రభాకర్, మహిళలు జాస్తి గంగాభారతి, పిట్టల లక్ష్మీకాంతం, మదారి , సాయి కుమారి, వరలక్ష్మి , వర కుమారి, మైధిలి బి, రసూల్ బి, పాల్గొన్నారు.



## కొండ రామారావు కుటుంబాన్ని పరామర్శించిన దయాకర్ రెడ్డి

ముదిగొండ మండలం అక్టోబర్ 28 వాయిస్ టుడే : ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,మండల యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు వల్లభి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండ రామారావు సోమవారం తెల్లవారుజామున ఆకస్మిక మరణం చెందారు.. ఈ సందర్భంగా కొండా రామారావు పార్థీవ దేహానికి పూలు వేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి నివాళులు అర్పించిన పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి, దేవరపల్లి అనంతరెడ్డి ఈ కార్యక్రమంలో వాకదాని కన్నయ్య, జూలకంటి సంజీవ రెడ్డి,కొమ్ము ఉపేందర్, రామ్ ప్రసాద్,సయ్యద్ రఫీ, మందరపు శ్రీనివాసరావు, కట్టకూరు ఉమారావు, తాళ్ళ శ్రీను, చంద్రయ్య తదితరులు ఉన్నారు.




## కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

రామకృష్ణాపూర్ అక్టోబర్ 28 (వాయిస్ టుడే): కాజిపేట్ లోని పద్మశాలి కమ్యూనిటీ హాల్ లో విక్టరీ షటోకాన్ కరాటే అసోసియేషన్ డు ఇండియా వారు నిర్వహించిన 2024 తెలంగాణ స్టేట్ ఓపెన్ కరాటే కుంపు ఛాంపియన్షిప్ పోటీల్లో రామకృష్ణాపూర్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచారు. అండర్ నైన్ స్పారింగ్ విభాగంలో తస్విక ప్రథమ స్థానాన్ని, స్పారింగ్ అండర్ 17 విభాగంలో మాధురి ప్రథమ స్థానాన్ని, శ్రీ హర్షిత ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. కటాస్ వివిధ గ్రూపుల నుండి విష్ణుప్రియ ప్రథమ స్థానం ,శ్రీ వైష్ణవి ద్వితీయ స్థానం, అనన్య తృతీయ స్థానం, సౌమ్యవేద ద్వితీయ స్థానం, అశ్విత్ ద్వితీయ స్థానం వివిధ భాగాల నుండి గెలుపొందారు. గ్రాండ్ ఛాంపియన్షిప్ ని కైవసం చేసుకున్న విద్యార్థులను, కరాటే మాస్టర్ జుల శ్రీనివాస్ ని విక్టరీ షటో కాన్ కరాటే అసోసియేషన్ డు ఇండియా ఫౌండర్ గ్రాండ్ మాస్టర్ మల్లికార్జున అభినందించారు.





# మహిళా శక్తి కాంటీన్‌ను ప్రారంభించిన కలెక్టర్, ఎమ్మెల్యే

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని తహసిల్దార్ పాత నివాస భవన ఆవరణలో రుద్ర సముద్రం ధనలక్ష్మి మహిళా సంఘం సభ్యులు ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను సోమవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో కలిసి ప్రారంభించారు. క్యాంటీన్ ను ప్రారంభించేందుకు వచ్చిన కలెక్టర్, ఎమ్మెల్యే కు మహిళా సంఘం సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్, ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించేందుకు ముందుకు వచ్చిన ధనలక్ష్మి మహిళా సంఘం సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. క్యాంటీన్ ను ప్రారంభించేందుకు ఎంత బ్యాంకు లోన్ తీసుకున్నారని కలెక్టర్ ఆ సంఘం సభ్యులను అడగగా, ఆ సంఘం సభ్యులైన రాజేశ్వరి, శశికళ, మహదేవమ్మ లు తమ వాటా ధనం కింద రూ.64 వేలు వేసుకుని, బ్యాంకు ద్వారా 4 లక్షల 16 వేలు లోన్ తీసుకుని మొత్తం రూ.6 లక్షల 40 వేల పెట్టుబడితో మహిళా శక్తి క్యాంటీన్ ను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ఏ నియోజకవర్గంలో రెండు మహిళా శక్తి క్యాంటీన్లు ప్రారంభం కాలేదని, మన మక్తల్ నియోజకవర్గంలో రెండు క్యాంటీన్లను ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. ఇదే నియోజకవర్గంలో మరో రెండు, మూడు మహిళా శక్తి క్యాంటీన్లను ప్రారంభించుకుందామని అన్నారు. బ్యాంకు ద్వారా రుణం తీసుకొని క్యాంటీన్లతో పాటు ఇతర మహిళ శక్తి కార్యక్రమాలను ప్రారంభించి మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆకాంక్షించారు. మహిళా శక్తి క్యాంటీన్ ను లాభదాయకంగా నడిపించాలని ఆమె సూచించారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. రాష్ట్ర సచివాలయం లో ప్రారంభించిన మహిళా శక్తి క్యాంటీన్ తర్వాత నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం లోనే రెండు క్యాంటీన్లు ప్రారంభించుకోవడం గొప్ప విషయం అన్నారు. ఇదే నియోజకవర్గంలోని ఊట్కూరు, నర్వ మండలాలలోనూ త్వరలో మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేసే దిశగా ముందుకు సాగుతున్నామన్నారు. ప్రభుత్వం తరుపున తక్కువ వడ్డీకే రుణాలు అందించి, మహిళా సాధికారతను పెంచే దిశగా ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, క్రీడా మైదానం దగ్గరలోనే తహసిల్దార్ పాత నివాస భవన స్థలం ఉన్నందున ఇక్కడ క్యాంటీన్ పెట్టుకోవాలని మహిళా సంఘాల సభ్యులకు సూచించడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రతి సమస్య పట్ల సానుకూలంగా స్పందిస్తున్నారని, ఈ ప్రాంతంపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి సాధించాలని ఎమ్మెల్యే కోరారు. మక్తల్ లో ఇప్పుడు ప్రారంభించిన ఈ మహిళా శక్తి క్యాంటీన్ కు ఎప్పుడైనా తాము వస్తే కుర్చీలు ఖాళీగా లేనంత రద్దీ ఉండాలని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం కలెక్టర్, ఎమ్మెల్యేను మహిళా సంఘం సభ్యులు శాలువాతో సత్కరించారు. చివరగా మక్తల్ ఎమ్మెల్యే కొత్త గార్లపాడు గ్రామస్తులకు స్మశాన వాటిక లేదని, ఎలాగైనా ఆ గ్రామానికి స్మశాన వాటిక స్థలాన్ని చూపించాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. స్పందించిన కలెక్టర్ గ్రామ శివార్లలో ఏదైనా ప్రభుత్వ స్థలాన్ని గుర్తించాలని తహాసిల్దార్, ఎంపీడీవోలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ మొగులప్ప, అడిషనల్ డిఆర్డిఏ అంజయ్య, మక్తల్ తహసిల్దార్ సతీష్ కుమార్, ఎంపీడీవో రమేష్, మున్సిపల్ కమిషనర్, మాజీ జడ్పీటీసీ లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రకాంత్ గౌడ్ , మాజీ ఎంపీపీ గడ్డంపల్లి హనుమంతు , మండల పార్టీ అధ్యక్షులు గణేష్, కాంగ్రెస్ టౌన్ పార్టీ అధ్యక్షులు ఏ రవికుమార్,ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు .

## యాదగిరి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దివ్య క్షేత్రంలో లక్ష పుష్పార్చన వేడుకలు



వాయిస్ టుడే/యాదగిరిగుట్ట:యాదాద్రి లక్ష్మీ నృసింహ స్వామి సన్నిధిలో ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని వివిధ రకాల పువ్వులతో లక్ష పుష్పార్చన ఆలయ అర్చకులు వైభవంగా పూజలు నిర్వహించారు.. భక్తి శ్రద్ధలతో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

## మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు: ఎస్ ఐ ఆరోగ్యం



జమ్మికుంట అక్టోబర్ 28 (వాయిస్ టుడే): జమ్మికుంట పట్టణ పరిధిలోని పోలీస్ స్టేషన్ సమీపంలో ఎస్ ఐ ఆరోగ్యం ఆధ్వర్యం లో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. పలు వాహన దారులను ఆపి బ్రీత్ అనలైజర్ టెస్ట్ నిర్వహించి పాజిటివ్ వచ్చిన వ్యక్తుల పైన కేసు లు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపరాదు అని , ఇది ఉల్లంఘన చేసిన వారిపైన చట్టపరంగా చర్యలు తప్పవని ఇక నుండి ప్రజల శ్రేయస్సు కోసం ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు.

## ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు



భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తూము చౌదరి ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి పొంగులేటి సేవలు మరువలేనివని, చిరస్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచే మహా నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దబాబు, పూణెం శ్రీనివాస్, జిల్లా మైనార్టీ కార్యదర్శి గౌస్ పాషా, మండల అధ్యక్షులు అయూబ్ ఖాన్, చుంచుపల్లి మండల అధ్యక్షులు గోరెబాబు, మాజీ సర్పంచులు బండా వెంకటేశ్వర్లు,అనూష, సంధ్య, భూక్య పద్మ, నరసింహారావు, బోడా సంతోష్ , నరేష్, అజ్జు, కృష్ణార్జున్ రావ్, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతల స్వీకరణ



రామకృష్ణాపూర్ అక్టోబర్ 28 (వాయిస్ టుడే) క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ గా గద్దె రాజు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యదర్శిగా పనిచేస్తున్న రాజు కు క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది ఈ మేరకు క్యాతనపల్లి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ గా వారు బాధ్యతలు స్వీకరించారు.

# అటహాసంగా రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు

### పొంగులేటి జన్మదిన సందర్భంగా ప్రారంభమైన కబడ్డీ పోటీలు

### భారీ ర్యాలీతో ప్రగతి మైదానం చేరుకున్న క్రీడాకారులు



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 28: కొత్తగూడెంలో రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని నిర్వహిస్తున్న రాష్ట్ర కబడ్డీ పోటీలను సోమవారం అటహాసంగా ప్రారంభించారు. ఓల్డ్ డిపో వద్ద పొంగులేటి జన్మదిన సందర్భంగా కబడ్డీ క్రీడల జిల్లా కాంగ్రెస్ నాయకులు కంచర్ల చంద్రశేఖర రావు, నాగ సీతారాములు, కోనేరు చిన్ని, ఆళ్ళ మురళి, ఊకంటి గోపాలరావు, తదితర కాంగ్రెస్ నాయకులు భారీ కేకును కట్ చేశారు. జిల్లా కేంద్రం కొత్తగూడెం ప్రకాశం స్టేడియం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. మోటార్ సైకిళ్లు, ఎడ్ల బండ్లు, కొమ్ము నృత్యాలతో క్రీడాకారులు, పొంగులేటి అభిమానులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. జై పిఎస్ఆర్ జై కాంగ్రెస్, జై పొంగులేటి, జైజై పొంగులేటి నినాదాలతో కొత్తగూడెం పుర వీధులు మార్మోగాయి. ఈ ర్యాలీలో గిరిజన సాంప్రదాయ కొమ్ము నృత్యం, బాణా సంచా పేలుళ్లతో కొత్తగూడెం ఓల్డ్ బస్ డిపో నుంచి ప్రకాశం స్టేడియం వరకు ర్యాలీ గా వచ్చి, క్రీడాకారులతో స్టేడియంలో మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. అనంతరం దయాకర్ రెడ్డి క్రీడల పతాకావిష్కరణ ఆవిష్కరణ చేశారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన కబడ్డీ క్రీడాకారుల నుంచి ప్రముఖులు గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, వైరా ఎమ్మెల్యే రామదాస్ నాయక్, మంత్రి క్యాంప్ కార్యాలయ ఇంచార్జి దయాకర్ రెడ్డి, జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ చీకటి కార్తీక్, మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, టీపీసీసీ సభ్యులు నాగ సీతారాములు, మహిళా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, నాగేంద్ర త్రివేది, తూము చౌదరి, వూకంటి గోపాల్ రావు, జెవిఎస్ చౌదరి, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, సోసైటీ చైర్మన్ మండే వీర హనుమంత్ రావు, విజయ బాయ్, యర్రంశెట్టి ముత్తయ్య, ఐఎన్టియూసి రజాక్, పీతాంబరం, మహిపతి రామలింగం, పెదబాబు, తదితరులు పాల్గొన్నారు.